SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

సంపుటి : 18 సంచిక : 320 ఎడిటర్ : విక్రం కుమార్ బుధవారం 30, జులై 2025 ప్రచురణ : హైదరాబాద్ పేజీలు: 8 వెల: రూ.5

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131



## హిమాచల్ ప్రదేశ్ ను ముంచెత్తిన వరదలు..

- మండి జిల్లాలో బీభత్సం..
- ఈ రోజు తెల్లవారుజామున కుండపోత
- కొట్టుకుపోయిన వాహనాలు.. రోడ్లు ధ్వంసం
- లోతట్టు ప్రాంతాల్లోని నివాసాల్లోకి చేరిన వరద

హిమాచల్ ప్రదేశ్ లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు తెల్లవారుజామున మండి జిల్లాలో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జిల్లాలోని పలు ప్రాంతాలను వరద ముంచెత్తింది. రోడ్లు ధ్వంసమయ్యాయి, వాహనాలు కొట్టుకుపోయాయి. వరద తగ్గిన తర్వాత బురదలో కూరుకుపోయాయి. వర్ష బీభత్సానికి

తరువాయి 2లో

## ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత మాకు చెప్పలేదు

### : లోక్ సభ వేదికగా మోదీ ప్రకటన

- కాంగ్రెస్ పార్టీపై నరేంద్ర మోదీ ఆగ్రహం
- కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని స్పష్టీకరణ
- పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని జేడీ వాన్స్‌కు చెప్పానన్న మోదీ
- ఆపరేషన్ సిందూర్‌ను కాంగ్రెస్ పార్టీ తప్పుపట్టడం శోచనీయమన్న మోదీ

లోక్‌సభ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేశారు. పాకిస్థాన్ మళ్లీ ఎలాంటి కుయుక్తులకు పాల్పడినా 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతుందని, దుశ్చర్యలకు తెగ బడితే దీటుగా బదులిస్తామని ఆయన హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రవాదులను మట్టుబెడుతున్నామని

తరువాయి 2లో





2లో

## ప్రజలారా! మోసపోకండి

- 'బాలయ్య-బసవతారకం ఈవెంట్'పై నందమూరి బాలకృష్ణ స్పందన
- బసవతారకం ఆసుపత్రి పేరిట మోసపూరిత ప్రకటనలు, కార్యక్రమాలను నమ్మవద్దని సూచన
- అనధికారిక, తప్పుదారి పట్టించే కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- 'బంగారు బాలయ్య -బసవతారకం ఈవెంట్'తో తనకు సంబంధం లేదని స్పష్టీకరణ

## హైదరాబాద్ నగరంలో అలాంటి పరిస్థితి తలెత్తకూడదు

- హైదరాబాద్ నగర అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి
- కాలుష్య రహిత నగరంగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడి
- పాతికేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు రూపొందించాలని ఆదేశం



ఢిల్లీ, ముంబై, చెన్నై వంటి నగరాల్లో విపరీతమైన కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, హైదరాబాద్ నగరంలో అలాంటి పరిస్థితి తలెత్తకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ మహానగర అభివృద్ధిపై కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భాగ్యనగరాన్ని కాలుష్యరహిత నగరంగా మార్చే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పాతికేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నగరంలో అండర్ డ్రైనేజీ, కేబుల్ వ్యవస్థలపై దృష్టి సారించాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు వరకు వారసత్వ కట్టడాలను రక్షించి, పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. పాతబస్తీ మెట్రో, మూసీ రివర్ ఫ్రంట్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కోర్ సిటీలోని కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు

తరువాయి 2లో

## మంత్రి లోకేశ్ సమక్షంలో టెజరాక్ట్ యూట్యూబ్ అకాడమీలతో ఎంఓయూ



2లో

- ఏపీలో క్రియేటర్ అకాడమీ ఏర్పాటుకు అవగాహన ఒప్పందం
- సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం
- దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించడమే ఒప్పందం ప్రధాన లక్ష్యమన్న మంత్రి

2లో

## ప్రధాని మోదీపై విరుచుకుపడిన సోనియాగాంధీ

## సముద్రాన్ని పూడ్చి నిర్మించిన జూరాంగ్ దీవిని సందర్శించిన సీఎం

## సింగపూర్ లో చంద్రబాబు బృందం పర్యటన




- పెట్రోకెమికల్ ఐల్యాండ్‌ను సందర్శించిన చంద్రబాబు
- ఏపీలో పారిశ్రామిక-లాజిస్టిక్ కారిడార్ పై ప్రకటన

ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలోని కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం పోర్టులను కలుపుతూ పారిశ్రామిక లాజిస్టిక్ కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సింగపూర్ పర్యటనలో భాగంగా మంగళవారం ప్రతిష్ఠాత్మక జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్‌ను సందర్శించిన అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ పోర్టుల అనుసంధానంతో పాటు, వాటికి సమీపంలో ప్రపంచశ్రేణి చమురు రిఫైనరీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్‌లో సింగపూర్ సృష్టించిన సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టు, ఇతర మౌలిక సదుపాయాలను ముఖ్యమంత్రి, మంత్రుల బృందం నిశితంగా పరిశీలించింది. సముద్రాన్ని పూడ్చి నిర్మించిన ఈ దీవిలో సమీకృత పెట్రోకెమికల్ ప్లాంట్, ఇంధన కేంద్రాన్ని సింగపూర్ ఏర్పాటు చేసింది. సుర్బానా జురాంగ్ డిప్యూటీ డైరెక్టర్ టియో ఎంగ్ కియాట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆండీలీ ముఖ్యమంత్రి బృందానికి స్వాగతం పలికి జురాంగ్ పెట్రోకెమికల్ కేంద్రాన్ని, దాని వ్యూహాత్మక ప్రాముఖ్యతను వివరించారు. ఈ కేంద్రం ఏర్పాటుకు చేసిన ప్రణాళికలు, వివిధ యుటిలిటీ మోడల్స్, లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను, అలాగే ముడి చమురు ప్రాసెసింగ్ ప్రక్రియతో పాటు పాలిమర్లు, ఇంధనాలు, స్పెషాలిటీ కెమికల్స్ వంటి ఇతర ఉత్పత్తుల గురించి వివరించారు. దాదాపు 3 వేల హెక్టార్ల సముద్రాన్ని భూమిగా మార్చి అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ హబ్‌ను ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించినట్లు అధికారులు తెలిపారు. ఈ భారీ ప్రాజెక్టులో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్, సమీకృత భద్రతా వ్యవస్థలు

తరువాయి 2లో

# ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత మాకు చెప్పలేదు

(మొదటిపేజీ తరువాయి)

ఆయన వెల్లడించారు. 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టి ఉగ్రవాదులను ఏరివేస్తున్నట్లు చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో చర్చకు సమాధానంగా మోదీ ప్రసంగించారు. కాల్పుల విరమణలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాత్రను ప్రధానమంత్రి తోసిపుచ్చారు. ఉగ్రవాదులను హతమార్చినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్' ఆపాలని ప్రపంచంలో ఏ నేత మనకు చెప్పలేదని ఆయన అన్నారు. మే 9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తనతో ఫోన్‌లో మాట్లాడారని, పాక్ భారీ దాడి చేయబోతోందని హెచ్చరించారని వెల్లడించారు. అలా జరిగితే పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని జేడీ వాన్స్‌కు స్పష్టం చేశానని అన్నారు. పాకిస్థాన్‌కు ఎవరు సాయం చేసినా చూస్తూ ఊరుకునేది లేదని తేల్చి చెప్పామని అన్నారు. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెబుతామని చెప్పానని, చెప్పినట్లుగానే పాక్‌కు ఎప్పటికీ గుర్తుండిపోయే సమాధానం ఇచ్చామని ప్రధానమంత్రి అన్నారు. పాక్ డీజీఎం అర్ధరాత్రి ఫోన్ చేసి 'ఆపరేషన్ సిందూర్' ఆపాలని కోరితేనే నిలిపివేసినట్లు స్పష్టం చేశారు. మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే పహల్గామ్ దాడి చేశారని మండిపడ్డారు. ఆ తర్వాత మన సైన్యం పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లి 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిందని గుర్తు చేశారు. ప్రపంచ దేశాలు 'ఆపరేషన్ సిందూర్'ను సమర్థించాయని, పాకిస్థాన్ వైపు మూడు దేశాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'ను కాంగ్రెస్ పార్టీ తప్పుబట్టడం శోచనీయమని ప్రధానమంత్రి అన్నారు. మీడియా హెడ్‌లైన్‌లలో వచ్చేందుకు కొందరు నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు మీడియా హెడ్‌లైన్‌లలో ఉంటారేమో కానీ ప్రజల మనసుల్లో ఉండలేరని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌ను కాంగ్రెస్ వెనుకేసుకు రావడం దౌర్భాగ్యమని ఆయన అన్నారు. పైలట్ అభినందన్ పాక్‌కు చిక్కినప్పుడు కూడా కాంగ్రెస్ ఇలాగే మాట్లాడిందని, కానీ ఆయనను సురక్షితంగా తీసుకువచ్చామని గుర్తు చేశారు. భారత సైనిక శక్తిపై తమకు పూర్తి నమ్మకం ఉందని ఆయన పేర్కొన్నారు.

# హైదరాబాద్ నగరంలో అలాంటి పరిస్థితి తలెత్తకూడదు

(మొదటిపేజీ తరువాయి)

తరలించాలని అధికారులకు తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని ముఖ్యమంత్రి అన్నారు. నిర్మాణ రంగ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ డంప్ చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మంచినీరు, మురుగు నీరు వ్యవస్థలను పూర్తిగా సంస్కరించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. మూసీపై బ్రిడ్జ్ కమ్ బ్యారేజీకి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. జూపార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అత్యాధునిక వసతులతో హోటల్ నిర్మించాలని ముఖ్యమంత్రి అన్నారు.

# ప్రజలారా! మోసపోకండి

బసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి పేరుతో జరుగుతున్న మోసపూరిత ప్రకటనలు, కార్యక్రమాలను నమ్మవద్దని సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రజలను హెచ్చరించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. అనధికారికంగా, తప్పుదారి పట్టించే విధంగా ఉన్న కార్యక్రమాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. బసవతారకం ఆసుపత్రి తరఫున జరిగే అన్ని అధికారిక కార్యక్రమాలు, విరాళాల అభ్యర్థనలు ధ్రువీకరించబడిన, పారదర్శక మాధ్యమాల ద్వారా మాత్రమే జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. మోసపూరిత ప్రకటనలు, కార్యక్రమాలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "ప్రజలకు హెచ్చరిక. 'బంగారు బాలయ్య బసవతారకం ఈవెంట్' పేరుతో అశ్విన్ అట్లూరి అనే వ్యక్తి నా పేరును, బసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి పేరును అనుమతి లేకుండా ఉపయోగిస్తూ విరాళాల సేకరణ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి నా అనుమతి లేదు. ఆసుపత్రి ట్రస్ట్ బోర్డు తరఫున కూడా ఎటువంటి అధికారిక ఆమోదం లేదు" అని బాలకృష్ణ పేర్కొన్నారు.

# ప్రధాని మోదీపై విరుచుకుపడిన సోనియాగాంధీ

గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సంక్షోభంపై 'నీచమైన మౌనం' వహిస్తున్నారని ఆమె ఆరోపించారు. గాజా ప్రజలకు మద్దతుగా భారతదేశం 'స్పష్టమైన, ధైర్యవంతమైన' వైఖరిని తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. సోమవారం దైనిక్ జాగరణ్‌లో ప్రచురితమైన ఆమె వ్యాసంలో ఈ మేరకు పేర్కొన్నారు. 'గాజా సంకట్ పర్ మూక్‌దర్శక్ మోదీ సర్కార్' (గాజా సంక్షోభంపై మౌనంగా ఉన్న మోదీ సర్కార్) అనే శీర్షికతో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియా గాంధీ ఇజ్రాయెల్ చర్యలను 'బార్బరిక్' (అనాగరికం), 'జెనోసైడ్' (మారణహోమం)గా అభివర్ణించారు. గాజాలో ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ విధించిన సైనిక నిర్బంధం, ఔషధాలు, ఆహారం, ఇంధన సరఫరాను క్రూరంగా నిరోధించడం 'మానవత్వానికి వ్యతిరేకమైన నేరం' అని ఆమె ఆరోపించారు. గాజా సంక్షోభంపై ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన వైఖరి తీసుకోకపోవడం 'రాజ్యాంగ విలువలకు ద్రోహం' అని ఆమె తీవ్రంగా విమర్శించారు.

2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడులు, ఇజ్రాయెలీ బందీలపై కొనసాగిస్తున్న చర్యలను తాను ఏమీ సమర్థించబోనని సోనియా స్పష్టం చేశారు. అయితే, ఇజ్రాయెల్ ప్రభుత్వం గాజా పౌరులపై చేపట్టిన ప్రతీకార చర్యలు 'అత్యంత దారుణమైనవి, నేరపూరితమైనవి' అని ఆమె ఆరోపించారు. గత రెండేళ్లలో గాజాలో 55,000 మంది పౌరులు, అందులో 17,000 మంది పిల్లలు మరణించారని, చాలా వరకు నివాస భవనాలు ధ్వంసమయ్యాయని, గాజా సామాజిక వ్యవస్థ పూర్తిగా శిథిలమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**భారతదేశ చారిత్రక వైఖరి**

1974లో ఇందిరా గాంధీ నాయకత్వంలో పాలస్తీన్ లిబరేషన్ ఆర్గనైజేషన్ (పీఎల్‌వో)ను పాలస్తీనియన్ ప్రజల ఏకైక చట్టబద్ధమైన ప్రతినిధిగా గుర్తించిన మొదటి అరబ్‌యేతర దేశంగా భారత్ నిలిచిందని సోనియా గుర్తు చేశారు. 1988లో పాలస్తీన్ దేశాన్ని అధికారికంగా గుర్తించిన మొదటి దేశాలలో భారతదేశం ఒకటని ఆమె పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు మరోసారి భారతదేశం నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నాయని, మోదీ 'స్పష్టంగా, ధైర్యంగా, సూటిగా' మాట్లాడాలని సోనియా కోరారు.

# బీసీ బిల్లు సాధన కోసం మూడు రోజుల దీక్ష : ఎమ్మెల్సీ కవిత

* **బీసీ బిల్లు సాధన కోసం ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటలు దీక్ష చేస్తానన్న కవిత**
* **ఈ బిల్లు దేశానికి ఎంత అవసరమో చాటి చెప్పేందుకు దీక్ష అంటూ ప్రకటన**
* **బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు దీక్ష**

బీసీ బిల్లు సాధన కోసం 72 గంటలు దీక్ష చేయనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఈ బిల్లు దేశానికి ఎంత అవసరమో చాటి చెప్పేందుకు ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటలు దీక్ష చేయనున్నట్టు ఆమె తెలిపారు. ఈ రోజు హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు దీక్ష చేయనున్నట్టు చెప్పారు.





# సముద్రాన్ని పూడ్చి నిర్మించిన జూరాంగ్ దీవిని సందర్శించిన సీఎం

(మొదటిపేజీ తరువాయి)



ఉన్నాయని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఏపీ పారిశ్రామిక ప్రగతిలో సింగపూర్ కంపెనీలు గ్లోబల్ భాగస్వాములుగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్, ఏపీ ఉన్నతాధికారులు కూడా ముఖ్యమంత్రితో పాటు జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్‌ను సందర్శించారు.

* **ఏపీ తీర ప్రాంతం: అభివృద్ధికి ముఖ ద్వారం, పెట్టుబడులకు గమ్యస్థానం**

సింగపూర్ పర్యటనలో భాగంగా వివిధ కంపెనీల సీఈఓలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమై, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను వివరించారు. రాష్ట్రంలో 1053 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం ఏపీకి అతిపెద్ద వనరు అని నొక్కి చెప్పారు. మారిటైమ్ ఆపరేషన్స్, మౌలిక వసతుల కల్పనపై సీఈఓలతో చర్చించారు. పోర్టుల నిర్మాణం, పోర్ట్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6 ఆపరేటింగ్ పోర్టులు ఉన్నాయని, మరో నాలుగు కొత్త పోర్టులు రానున్నాయని వెల్లడించారు. లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని, డ్రై పోర్టుల నిర్మాణం, ఇన్ ల్యాండ్ వాటర్‌వేస్ ద్వారా సరుకు రవాణా వంటి ప్రణాళికలు ఉన్నాయని వివరించారు. టూరిజంకు పెద్ద పీట వేస్తున్నామని, క్రూయిజ్ టూరిజానికి ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు.

* **సింగపూర్ దేశ అధ్యక్షుడు, మాజీ ప్రధానితో సీఎం చంద్రబాబు భేటీ**

సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాని, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్‌తో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఏపీ, సింగపూర్ ప్రభుత్వాలు కలిసి వివిధ రంగాల్లో పనిచేసే అంశంపై చర్చించారు. ఈ పర్యటనతో ఏపీలోని వివిధ రంగాల్లో సింగపూర్‌తో కలిసి పనిచేసేలా కొత్త అధ్యాయానికి నాంది పలికినట్లు ముఖ్యమంత్రి షణ్ముగరత్నంతో చెప్పారు. నాలెడ్జ్ ఎకానమీ, మౌలిక సదుపాయాల కల్పన, సెమీకండక్టర్లు, అమరావతి అభివృద్ధి, అర్బన్ ప్లానింగ్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యంతో ముందుకు వెళ్లే అంశాలపై ఇరువురు నేతలతో ముఖ్యమంత్రి చర్చించారు. సింగపూర్ మాజీ ప్రధాని లీ సైన్ లూంగ్‌తో సమావేశమైన సీఎం చంద్రబాబు.. భారత్‌సింగపూర్‌ల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అయ్యేందుకు తమ పర్యటన ఉపకరిస్తుందని అన్నారు.

## మంత్రి లోకేశ్ సమక్షంలో

# టెజరాక్ట్, యూట్యూబ్ అకాడమీలతో ఎంఓయూ



ఏపీలో సృజనాత్మక ఆర్థిక వృద్ధి కోసం క్రియేటర్ అకాడమీని స్థాపించడానికి రెండు ప్రధాన సంస్థలతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్ షాంగ్రీలా హోటల్ లో జరిగిన కార్యక్రమంలో టెజారాక్ట్, US Inc. ప్రెసిడెంట్ తేజ ధర్మ, యూట్యూబ్ అకాడమీ ఇండియా హెడ్ అర్జున్ దొరైస్వామి, ఏపీ ప్రభుత్వం ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సృజనాత్మక కంటెంట్ తయారీ కోసం ఏపీ ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేస్తుంది. పాఠ్యాంశాలు, శిక్షణా కార్యక్రమాలకు గూగుల్ సంస్థ వనరులు, సాంకేతికత, నైపుణ్యాలను అందించనుండగా.. టెజారాక్ట్ సంస్థ ఫిజికల్ సెటప్, నిర్వహణ, రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. డిజిటల్ కంటెంట్ పరిశ్రమలో విజయం సాధించేందుకు ఔత్సాహిక సృష్టికర్తలను సన్నద్ధం చేయడం, వారికి అవసరమైన స్కిల్స్, నాలెడ్జి, వనరులు సమకూర్చడం ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించడమే ఒప్పందం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి లోకేశ్ అన్నారు.

# హిమాచల్ ప్రదేశ్ ను ముంచెత్తిన వరదలు..

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించి స్థానికులు వీడియోలు తీసి సోషల్ మీడియాలో అప్ లోడ్ చేయగా.. అవి వైరల్‌గా మారాయి. వరదల కారణంగా జిల్లాలోని పలు రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోని నివాసాలను వరద ముంచెత్తింది. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. వర్షాలు, వరదల కారణంగా జిల్లాలో ముగ్గురు మరణించారని అధికారులు తెలిపారు. భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని వివరించారు. మండి జిల్లా కేంద్రంలోని జైల్ రోడ్, జోనల్ హాస్పిటల్ రోడ్, సైంజ్ రీజియన్ తదితర ప్రాంతాల్లో వరదల ప్రభావం ఎక్కువగా ఉందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్, మండి డిప్యూటీ కమిషనర్ తదితరులు పర్యటించారు. కొనసాగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రెస్క్యూ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో, శిథిలాల తొలగింపులో రెస్క్యూ సిబ్బంది 24 గంటలూ నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. కాగా, వర్షాలకు పలుచోట్ల కొండచరియలు విరిగిపడడంతో పఠాన్ కోట్ మండి జాతీయ రహదారి, కిరాత్పూర్ మనాలి నాలుగు లేన్ల రహదారి, చండీగఢ్ మనాలి హైవేలు మూతపడ్డాయి. కొండచరియలను తొలగించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించేందుకు అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

## కొంపముంచిన మానవత్వం..

# సాయం చేసినందుకు 13 నెలల జైలు!

భోపాల్: కొన్నిసార్లు మంచి చేసేందుకు ప్రయత్నించినా.. కథ అడ్డం తిరిగి మనమే వివాదాల్లో చిక్కుకోవాల్సి వస్తుంది. చివరికి ముద్దాయిగా తేలిన సందర్భాలూ ఉంటాయి. సరిగ్గా ఇలాంటి అనుభవమే మధ్యప్రదేశ్‌లోని ఓ సామాన్యుడికి ఎదురైంది. అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళను ఆస్పత్రిలో చేర్చి.. 13 నెలలు జైలు జీవితం గడపాల్సి వచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. భోపాల్‌లోని ఆదర్శనగర్‌కు చెందిన రాజేశ్ విశ్వకర్మ ఓ సాధారణ దినసరి కూలీ. స్థానిక మురికివాడలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని కుటుంబంతో జీవనం సాగించేవాడు. గతేడాది జూన్‌లో తన పొరుగింటి మహిళ అనారోగ్యానికి గురవ్వడంతో.. దగ్గర్లోని ఆస్పత్రిలో చేర్చాడు. ఆమె అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు రాజేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. కాస్త బెరుకుగా సమాధానాలు చెప్పడంతో అతడే చంపేసి ఉంటాడని భావించి.. అరెస్టు చేశారు. అక్కడికి 9 రోజుల వరకు కనీసం కుటుంబ సభ్యులకు కూడా సమాచారం ఇవ్వలేదు. పేదవాడు కావడంతో అతడి తరఫున వాదించేందుకు లాయర్లెవరూ ముందుకు రాలేదు. దీంతో న్యాయస్థానం ఈ కేసును ప్రభుత్వ న్యాయవాదికి అప్పగించింది. రాజేశ్‌ను కలిసి జరిగిన విషయం చెప్పాలని ఆయన కోరగా.. తన తప్పేమీ లేదని, ఆరోగ్యం బాగోలేకపోడంతోనే ఆమెను ఆస్పత్రిలో చేర్చానని వివరించాడు. మరోవైపు మెడికల్ రిపోర్టుల్లోనూ అనారోగ్యంతోనే మృతి చెందినట్లు ఉండటాన్ని గుర్తించిన లాయర్‌కు పోస్టుమార్టం రిపోర్టులో గొంతుకోసి చంపినట్లు ఎలా వచ్చిందో అర్థం కాలేదు. దీనిపై పోలీసులను లోతుగా ప్రశ్నించగా.. అసలు విషయం బయటపడింది. పోలీసులు, పోస్టుమార్టం సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగినట్లు గుర్తించిన లాయర్.. ఇదే విషయాన్ని కోర్టుకు ఆధారాలతో సహా సమర్పించారు. రాజేశ్‌ను నిరపరాధిగా గుర్తించిన న్యాయస్థానం అతడిని విడుదల చేయాలని పోలీసులను ఆదేశించింది. అయితే, జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత తన జీవితం మరింత దుర్భరంగా తయారైందని



రాజేశ్ వాపోతున్నాడు. తన కుటుంబం రోడ్డున పడిందని, 13 నెలల క్రితం పోలీసులు ఇంటికి తాళం వేయడంతో.. అప్పటి నుంచి అద్దె చెల్లించాల్సి వస్తోందని చెబుతున్నాడు. మరోవైపు జైలుకెళ్లి వచ్చానన్న కారణంతో తనకు ఎవరూ పని ఇవ్వడం లేదన్నాడు. దీంతో కుటుంబాన్ని ఎలా పోషించాలో అర్థం కావడం లేదని వాపోతున్నాడు.

epaper.samayamdaily.net
సమయం
APTEL/2006/18267
మన గొంతుకే.. మన పత్రిక





నాగుల పంచమి సందర్భంగా ఆలయాల్లో పోటెత్తిన భక్తజనం... ఈరోజు నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ శాంతినగర్ లో గల ఎల్లమ్మ గుడిలో నాగేంద్ర స్వామి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించిన భక్తజనం ప్రతి సంవత్సరం నాగుల పంచమి ఆలయ నిర్వాహకుడు వెంకటేశ్వర్లు ఘనంగా నిర్వహిస్తారు ఈ ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి నాగేంద్ర స్వామి కృపకు పాత్రులైనారు పాలభిషేకం చేయడం వల్ల ఎలాంటి దోషాలు ఉన్న పోతాయని భక్తుల నమ్మకం అలాగే ఈ ఆలయానికి ఒక విశిష్టత ఉంది వరంగల్ తూర్పు లో పోటీ చేసే ప్రతి ప్రజాప్రతినిధి ఇక్కడ ఆలయాన్ని దర్శించినాకే ప్రచారం మొదలు పెడతారు అంతటి ప్రాముఖ్యత గల దేవాలయం

*- వరంగల్ రిపోర్టర్, సమయం న్యూస్*



ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సెన్సార్ బోర్డు మెంబర్ అక్కల సుధాకర్



## పశు వైద్య శాల తనిఖీ

* **జైనథ్ మండలం లోని పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.**

ఆదిలాబాద్ జూలై 29(సమయం న్యూస్): మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా జైనథ్ మండలం లోని పశు వైద్య శాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కార్యాలయ పనితీరును, పశువైద్యుల హాజరు, ఔషధాల నిల్వలు, రోగ నిర్ధారణ పరికరాల వినియోగం, రికార్డ్ నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పశువైద్య సేవలు సమర్థంగా, సమయానికి అందుబాటులో ఉండాలని రైతులుపశుపాలకు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని ఆన్నారు . ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పశువులకు ఎలా వైద్యం చేస్తున్నారో ప్రత్యక్షంగా పరిశీలించి, మండల పశు సంపద వివరాలు , మందుల కొరత ఉందని తెలుసుకొని మందుల కొరత లేకుండ వారం రోజుల్లో అందుబాటులో ఉంచుతామని రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా పశు వైద్య శాల అధికారుల పనితీరును అభినందించారు .. ఈ కార్యక్రమంలో RDO స్రవంతి, అసిస్టెంట్ కంపౌండర్ ముజిద్ ఖాన్ , mpo మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదల రేషన్ డీలర్ మండల అధ్యక్షునిగా తుజాల్పురం వీరేష్



పటాన్ చెరు (గుమ్మడిదల), జులై 29,సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని రేషన్ డీలర్స్ మండల కమిటీ ఎన్నిక మంగళవారం స్థానిక మండల కార్యాలయం ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా మండల రేషన్ డీలర్లు సమావేశమై, వీరన్నగూడెం గ్రామానికి చెందిన తుజాల్పురం వీరేష్ ను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షునిగా పీ లింగారెడ్డి ప్రధాన కార్యదర్శిగా టి వెంకటేష్, సహాయ కార్యదర్శిగా జి శ్రీకాంత్, కోశాధికారిగా జి యాదగిరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తుజాల్పురం వీరేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు మండల రేషన్ డీలర్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రేషన్ డీలర్ల సమస్యలపై పోరాటం చేస్తానని ఆయన అన్నారు. సమస్యలను జిల్లా కమిటీకి, రాష్ట్ర కమిటీలకు తెలియజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండలం రేషన్ డీలర్ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే రైతాంగానికి సమృద్ధిగా సాగుజలాలు

* **నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్**
* **సాగర్‌గేట్లు ఎత్తి నీరు విడుదల చేసిన మంత్రులు**



కాంగ్రెస్ హయాంలోనే రైతాంగానికి సమృద్ధిగా సాగుజలాలు అందాయని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం 587 అడుగులకు చేరుకోవడంతో.. మంగళవారం ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఆయన డ్యాం గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేశారు. మొదట 13వ నంబరు క్రస్ట్ గేటును, ఆ తర్వాత 14, 12, 11, 15, 16 గేట్లను తెరిచారు. అనంతరం మంత్రులు విలేకరులతో మాట్లాడారు. 18 ఏళ్ల తర్వాత సాగర్ ప్రాజెక్టు నీటిని విడుదల చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఉత్తమ్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నల్గొండ జిల్లాలో 1.46 లక్షల ఎకరాలకు, సూర్యాపేటలో 2.30 లక్షల ఎకరాలకు, ఖమ్మంలో 2.54 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తోందన్నారు. ప్రస్తుతం సాగర్ విద్యుదుత్పత్తి కేంద్రంలోని 7 యూనిట్ల ద్వారా 700 మెగావాట్లు, ఎడమ కాల్వ నీటిని వినియోగించి 2 యూనిట్ల ద్వారా 60 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మూడు పంట కాలాలు కలిపి మొత్తం 281 లక్షల టన్నుల ధాన్యం పండిందని, ఇందులో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పాత్ర ముఖ్యమన్నారు. భారాస హయాంలో 89 లక్షల రేషన్ కార్డులు, 2.81 కోట్ల మంది లబ్ధిదారులుండగా.. ప్రస్తుతం 96.95 లక్షల కార్డులు, 3.78 కోట్ల మందికిపైగా లబ్ధిదారులు ఉన్నారని ఆయన వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 7,95,685 కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు జీవనాడిగా ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను తెరిచి ఆయకట్టు రైతాంగానికి నీరందించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. అనంతరం మంత్రులు, అధికారులు సాగర్ ఎడమ కాలువను సందర్శించి... కృష్ణా జలాలకు పుష్పాభిషేకం చేశారు. 1,000 క్యూసెక్కులను పాలేరు జలాశయానికి లాంఛనప్రాయంగా విడుదల చేశారు. పెద్దవూర, హుజూర్‌నగర్, కట్టంగూర్ మండలాల్లో రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యేలు కుందూరు జైవీర్‌రెడ్డి (నాగార్జునసాగర్), బత్తుల లక్ష్మారెడ్డి (మిర్యాలగూడ), కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. మంత్రులు ఆరు క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు వదలగా... ఆ తరువాత అధికారులు 14 గేట్ల ద్వారా 10,932 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మంగళవారం సాయంత్రం వరకు 26 గేట్ల ద్వారా 2,04,048 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు.

* **కార్యక్రమానికి హాజరుకాని కోమటిరెడ్డి**

సాగర్ నీటి విడుదల కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా హాజరు కావాల్సి ఉన్నా రాలేదు. ఉదయం 9 గంటలకే ఆయన హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. మరో మంత్రి ఉత్తమ్ రాక ఆలస్యం కావడంతో కోమటిరెడ్డి హైదరాబాద్‌లోని తన ఇంటికి వెళ్లిపోయినట్లు తెలిసింది.



* **శ్రీశైలం ప్రాజెక్టు ఎనిమిది గేట్ల ఎత్తివేత**

అచ్చంపేట న్యూటౌన్, న్యూస్‌టుడే: ఎగువన కురుస్తున్న వర్షాలకు శ్రీశైలం ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరుతోంది. ఈ మేరకు ప్రాజెక్టు ఎనిమిది గేట్లను 10 అడుగుల మేర పైకెత్తి 2,16,520 క్యూసెక్కుల నీటిని దిగువ నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నట్లు జలాశయ అధికారులు తెలిపారు. జలాశయం సామర్థ్యం మంగళవారం సాయంత్రానికి 882.80 అడుగులు, 203.4290 టీఎంసీలుగా నమోదైంది. జూరాల విద్యుదుత్పత్తి కేంద్రం నుంచి 27,228 క్యూసెక్కులు, గేట్ల ద్వారా 1,18,296 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 1,22,326 క్యూసెక్కుల నీరు కృష్ణానదిలోకి చేరుతోంది. శ్రీశైలం ఎడమ విద్యుదుత్పత్తి కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడి ఉత్పత్తి కేంద్రం నుంచి 30,397 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

# ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం సబ్సిడీ: మంత్రి తుమ్మల



పామ్ ఆయిల్ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులతో ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు. మంగళవారం వికారాబాద్ పరిసర ప్రాంతంలోని కొత్తపల్లిలోని కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో చేపట్టిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాటేషన్ డ్రైవ్ లో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి రైతులను ఆదుకునే దిశగా పనిచేస్తుందన్నారు. పామ్ ఆయిల్ పంట సాగుతో అధిక లాభాలు ఆర్జించడంతో పాటు మూడు సంవత్సరాల పాటు అంతర్గత కూరగాయ పంటలతో వ్యవసాయం సాగు చేయవచ్చునని మంత్రి తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం సబ్సిడీని అందిస్తూ రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రైతులకు మొక్కలు ఇవ్వడంతో పాటు డ్రిప్ పరికరాలను అందించే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని అదే విధంగా మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలు వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధిక దిగుబడి వచ్చే విత్తనాలను రైతులకు అందించాలని మంత్రి సూచించారు. జిల్లాలో పెద్ద మొత్తంలో ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసినట్లయితే రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఫ్యాక్టరీని శంకుస్థాపన చేసుకుందామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునే దిశగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను అమలుపరుస్తున్నామని, త్వరలోనే పంటల బీమను కూడా వర్తింపచేస్తామని మంత్రి తెలిపారు. అనంతరం శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధికంగా ప్రాముఖ్యత నిస్తూ రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నరలోనే వ్యవసాయ రంగం కోసం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని, రైతులను రుణ బారం నుండి విముక్తులను చేయడానికి 25 లక్షల మంది రైతులకు చెందిన 21 వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందని సభాపతి తెలిపారు. రైతు భరోసాను ఏడాదికి ఎకరాకు 12 వేలకు పెంచి కేవలం తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో వేయడం జరిగిందని ఆయన అన్నారు. రైతు బీమా, సన్న రకాల వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, వ్యవసాయ రంగానికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే రైతుల కష్టాలు తీర్చడానికి భూ భారతి తీసుకువచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ హష్మీన్ భాష, డిప్యూటీ డైరెక్టర్ నీరజ గాంధీ, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి సత్తార్, వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, ఆర్డీఓ వాసుచంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ బాధ్యత మీదే

* **వైద్యాధికారులతో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**
* **మాక్లూర్ లో విస్తృత తనిఖీలు నిర్వహించిన జిల్లా పాలనాధికారి**



నిజామాబాద్, జూలై 29(సమయం న్యూస్). : ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ వైద్యాధికారులదేనని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మాక్లూర్ మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి సెంటర్, మండల విద్యాశాఖ అధి కారి కార్యాలయం, వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోడౌన్, శాఖా గ్రంథాలయం, సబ్ పోస్టాఫీస్ తదితర కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఇందిరమ్మ ఇళ్ళ ప్రగతి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా మాక్లూర్ పీ.హెచ్.సీని సందర్శించిన కలెక్టర్, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ , ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సీబీపీ, షుగర్, రక్తపోటు తదితర వ్యాధుల నిర్ధారణ కోసం సగటున ప్రతిరోజు ఎన్ని రక్తపరీకలు జరుపుతున్నారు, వాటి ఫలితాలను ఎలా తెలియజేస్తున్నారని ప్రశ్నించారు. రక్త పరీక్షల నిర్వహణ వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ప్రభుత్వ బడులు, వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించే సమయంలో పిల్లల రక్త నమూనాలను సైతం సేకరించాలని, పీ.హెచ్.సీలలో పరీక్షలు జరిపి వాటి ఫలితాల ఆధారంగా అవసరమైన విద్యార్థులకు మెరుగైన చికిత్సలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యాక్సినేషన్, టీ.బీ నిర్ధారణ పరీక్షలు శత శాతం జరిగేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, పాముకాటు మందు, ఇతర అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పీ.హెచ్.సీతో పాటు దీని పరిధిలోని ఆరు సబ్ సెంటర్ల ద్వారా అందించాల్సిన వైద్య సేవలు పక్కాగా ప్రజలకు అందేలా పర్యవేక్షణ జరపాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే, వాటిని వెంటనే సరిదిద్దుకోవాలని, ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే గురుతర బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ హితవు పలికారు. మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఇలాంటి దురదృష్టకర సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. దీనివల్ల ఆ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం కలెక్టర్ అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ సెంటర్ కు ఆనుకుని ఉన్న ఎంఈఓ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించగా, పలువురు సిబ్బంది విధుల్లో లేకపోవడాన్ని గమనించి హాజరు పట్టికను తనిఖీ చేశారు. సిబ్బంది గైర్హాజరు గురించి ఇంచార్జ్ ఎం.ఈ.ఓ సత్యనారాయణను ఆరా తీయగా, సెలవులో ఉన్నారని తెలిపారు. అక్కడినుండి కలెక్టర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను సందర్శించి, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల కోసం వచ్చిన రైతులను పలుకరించి, అవసరాలకు సరిపడా ఎరువులు అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని రైతులు తెలిపారు. గోడౌన్ వద్ద ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును ప్రదర్శించడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, శాఖా గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించిన సమయంలో అది మూసి ఉండడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

# పులుల సంరక్షణతోనే జీవ వైవిధ్యం !

దేశంలో పర్యావరణంపై ఆసక్తి, శ్రద్ధ లేకుండా పోతోంది. మానవజాతి పెరుగుతున్నా కొద్దీ పక్కనున్న ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారు. అడవులను నరికివేస్తూనే..అడవుల్లోని జంతుజాలాన్ని కూడా ఉనికి లేకుండా చేస్తున్నారు. దీంతో ఇప్పటికే అనేక జంతుజాతులు నశించాయి. మనం బతికితే చాలు...మిగతా ఏమయితే ఏమిటన్న ధోరణి ప్రబలింది. ఈ క్రమంలో అడవుల విధ్వంసంతో జంతుజాలం నశిచింది. ప్రపంచవ్యాప్తంగా విచక్షణారహితంగా అడవుల నరికివేత, అక్రమంగా పులులను వేటాడడం లాంటి పలు కారణాలతో పులి జాతి అంతరించే స్థాయికి చేరడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏట 29 జులై రోజున 'అంతర్జాతీయ పులుల దినం లేదా ఇంటర్నేషనల్ టైగర్ డే' పాటించడం ఆనవాయితీగా మారింది. 2010 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. పులులను కాపాడుకోవడం, వాటి ఆవాసాలను సంరక్షించుకోవడం, అక్రమ వేటలను మానుకోవడం, జీవ వైవిధ్యాన్ని కాపాడే ప్రాధాన్యాన్ని వివరించడం, టైగర్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడం, టైగర్ రిజర్వులను నియంత్రించడం లాంటి అంశాల్లో సామాన్య జనాలకు అవగాహన కల్పించడానికి ఈ వేదికలను ఉపయోగించుకోవాలి. పిల్లుల జాతిలో అతి పెద్ద జంతువుగా పులికి పేరుంది. 2025 అంతర్జాతీయపులుల దినం ఇతివృత్తంగా మానవులు, పులులు సామరస్యంగా సహజీవనం చేయడం అనే అంశాన్ని తీసుకొని పులుల సంరక్షణ బాధ్యతలను వివరించడం జరుగుతుంది. ఇటీవల ఆదిలాబాద్ కవ్వాల్ రక్షణకు జివో 49ని తెలంగాణ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. కానీ అందరూ ఒక్కటై దానిని అమలు చేయకుండా పక్కన పెట్టేయించారు. ఇది అమలు చేయడం ద్వారా పులుల సంరక్షణకు ప్రభుత్వం పూనుకుంది. కానీ గిరిజనుల జీవనానికి ఇది అడ్డంకిగా మారిందన్న ఆందోళనతో పులుల రిజర్వ్ ఫారెస్ట్ రోణ పక్కకు పోయింది. నిజానికి ఇది ప్రజల్లో అవగాహన లేమి కారణంగా జరుగుతున్నదని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. జీవవైవిధ్యం కాపాడటంలో పులులదే కీలక పాత్ర. వాటికి తెలియకుండానే అడవిని రక్షిస్తుంటాయి. మొక్కలను తినే జీవ జాతులను పులులు చంపి తినకపోతే అడవి అనేదే మిగలదు. అంటే...సాధు జంతువులను వేటాడుతూ... పులులు ఎకో సిస్టమ్‌ను బ్యాలెన్స్ చేస్తూ ఉంటాయి. అయితే రానురాను అడువులు ధ్వంసం అవుతుండటం వల్ల వీటి సంఖ్య తగ్గిపోతోంది. అవి మనుగడ సాగించేందుకు అవసరమైన అనుకూల వాతావరణం ఉండటం లేదు. క్రమంగా ఇవి అంతరించి పోయే ప్రమాదముందని గుర్తించిన ప్రపంచ దేశాలు, ఏటా జులై 29న అంతర్జాతీయ పులుల దినోత్సవం జరుపుకుంటున్నారు. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టుపక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్నిరకాల జంతువులుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతో కూడిన దట్టమైన అడవి ఉండాలి. అందుకే ఈ లెక్కన ఇప్పుడున్న పరిస్థితుల్లో పులులు. మనుగడ సాగించాలంటే...ఒక్కో పులికి 25 వేల ఎకరాల అడవిని కాపాడుకోవాల్సి ఉంటుందని శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. పులి తన ప్రాణాలు కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతుంది. మూడేళ్ల వయసు రాగానే మగ పులి సొంత సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది. అయితే అడవులు అంతరించడం. అడవుల్లో నీటి కుంటలు లేకపోవడం వల్ల అవి ఊళ్లలోకి రావాల్సి వస్తోంది. నగరాలు పెరగడం, గ్లోబలైజేషన్ ప్రభావంతో రానురానూ అడవులు తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం 93 శాతం పులులు కేవలం అడవుల నరికివేత వల్ల అంతరించిపోతున్నాయని ఓ అధ్యయనంలో వెల్లడైంది. ప్రస్తుతం కేవలం ఆరు జాతుల పులులు మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. అనేక టైగర్ జాతులు పూర్తిగా అంతరించి పోయాయి. 2014 వరల్డ్ వైడ్ ఫండ్ లెక్కల ప్రకారం వందేళ్ల క్రితం సుమారు లక్ష పులులు ఉండేవి. కాని ఇప్పుడు వాటి సంఖ్య చాలా తగ్గిపోయిందని వరల్డ్ వైడ్ ఫండ్ ప్రతినిథులు చెబుతున్నారు. పులుల సంఖ్య పెరగడం ద్వారా ఎకో సిస్టమ్ లో మంచి మార్పులు రావడమే కాకుండా, పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. పులులు అంతరిపోవడానికి వేట, వాతావరణ మార్పులతోపాటు, పులులకు షెల్టర్ లేకపోవడం ముఖ్యమైన కారణాలు. అంతేకాకుండా పులి చర్మం, గోళ్లకు డిమాండ్ ఎక్కువ. చైనీస్ సంప్రదాయ వైద్యంలో పులుల గోళ్లు, పళ్లు,మీసాలను ఉపయోగిస్తారు. వాటి కోసం ఎక్కువ ధర చెల్లిస్తారు. అందుకే పులుల వేట, స్మగ్లింగ్ కూడా ఎక్కువైంది. దీంతో కేవలం పులులు మాత్రమే కాదు. ఇతర జీవులు కూడా మెల్లగా అంతరిస్తున్నాయి. కేవలం అడవుల్ని నరకడం వల్లనే దాదాపు 93 శాతం వాటి ఆవాసాల్ని కోల్పోతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. పులుల్ని, ఇతర జీవరాశులని సంరక్షించుకోవాలంటే.. అడవులు పెంచడం ఒక్కటే మార్గమని అర్థం అవుతోంది. అడవులు పెంచడం ద్వారా జంతువుల సంఖ్య పెరగడమే కాక పర్యావరణ సమతుల్యం కూడా దెబ్బ తినకుండా ఉంటుంది. వాతావరణ మార్పులు కూడా జంతువులు అంతరించ డానికి కారణం కాబట్టి వాతావరణ మార్పులకు కారణమయ్యే ప్లాస్టిక్, కాలుష్యాన్ని కూడా తగ్గించాల్సిన అవసరం ఏర్పడిరది. మనదేశంలో పులి జాతీయ జంతువు కాబట్టి కొంతవరకైనా పులుల్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా మేలుకోకపోతే ఉన్న నాలుగు జాతులు కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందని గత కొన్నేళ్ల నుంచి టైగర్ ట్రాకర్స్ వ్యవస్థను బలపరిచారు. ప్రపంచం మొత్తం మీద ఉన్న పులుల సంఖ్యలో సగానికి పైగా మనదేశంలోనే ఉన్నాయి. పులులను కాపాడుకోవల్సిన అవసరాన్ని మనదేశం ఎప్పుడో గుర్తించింది. 1972లోనే పులిని జాతీయ జంతువుగా ప్రకటించి, తర్వాతి ఏడాది నుంచే ప్రాజెక్ట్ టైగర్ ను ప్రారంభించింది. పులుల్ని వేటాడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్టాలు తెచ్చినా వాటి అంతం ఆగడం లేదు. వాటి సంరక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తోంది. దేశంలో 48 పులి అభయారణ్యాలను ఏర్పాటు చేశారు. పులుల సంరక్షణ గురించి ప్రజల్ని చైతన్యవంతం చేయడం కోసం ఇండియన్ రైల్వే.. టైగర్ ఎక్స్ ప్రెస్ పేరుతో టూరిస్ట్ రైలు సేవలను కూడా ప్రారంభించింది. ఇందులో బాంధవగడ నేషనల్ పార్క్, కన్హా నేషనల్ పార్కులో సఫారీకి తీసుకెళ్తారు.ప్రపంచ పులుల్లో 70 శాతానికి పైగా భారత్‌లోనే ఉండడం విశేషం. నేడు పులుల జనాభా వృద్ధి రేటు 6.1 శాతంగా నమోదు అవుతున్నది. శతాబ్దం క్రితం ఒక లక్ష వరకు ఉన్న పులులు నేడు కేవలం 5,574 మాత్రమే ఉండడం విచారకరం. పులుల ఆవాసాలైన అడవులను నరికి వేస్తుండటంతో అవి మానవ ఆవాసాల్లోకి రావడం జరుగుతోంది.పులుల్లో చాలా అరుదైన జాతి రాయల్ బెంగాల్ టైగర్.. దీన్ని పెద్ద పులి అంటారు. ఇది మన దేశం లో తప్ప ఇంకెక్కడా కనిపించదు. బెంగాల్ టైగర్ గాడ్రిరపు సుమారు రెండు కిలోమీటర్ల వరకు వినిపిస్తుంది. ఇవి రోజుకు దాదాపు 21 కిలోల మాంసాన్ని తింటాయి. పులులు అడవిలో వాటి సరిహద్దులను అవే ఏర్పాటు చేసుకుంటాయి. ఆ సరిహద్దులకు లోపల వున్న ప్రాంతమంతా వాటి సామ్రాజ్యమే. ఆ సరిహద్దులు దాటి ఏ ఇతర జంతువులు ప్రవేశించినా వాటికి మరణమే. ప్రతి రెండేళ్లకోసారి ఒక్కో ఆడ పులి రెండు నుంచి నాలుగు పిల్లల్ని పెడుతుంది. పులులు పుట్టిన 18 నెలల నుంచే వేటాడటం మొదలు పెడతాయి. ఇలా పులలను రక్షిస్తేనే అడవులు పెరుగుతాయి. జీవవైవిధ్యం పెరుగుతుందని గుర్తించాలి.

# కౌకుంట్ల మండలం లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్







మహబూబ్ నగర్ జులై29(సమయం న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి లబ్ధిదారులకు తెలిపారు. కౌకుంట్ల మండలం తిరుమలాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామంలో 56 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు.ఎన్ని చదరపు అడుగులలో నిర్మిస్తున్నారు .ఇంటి నిర్మాణం కు ఎంత ఖర్చు అవుతుందని అడిగారు.మేస్త్రీ కి ఎంత చెల్లిస్తున్నారు. ఇసుక సరఫరాకు ట్రాక్టర్,లేబర్ కు ఎంత చెల్లిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవల్ పూర్తయిన వారు పిల్లర్ లు వేసి త్వరగా స్లాబ్ లెవల్ పూర్తి చేయాలన్నారు. డబ్బులు విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని వివిధ దశలో పనులు పూర్తి చేసిన వెంటనే మీ అకౌంటులలో డబ్బులు జమ అవుతాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన మెటీరియల్ ను తక్కువ ధరకు ఇచ్చేందుకు మండలాల్లో షాపుల యాజమాన్యులతో ,మేస్త్రీలు తక్కువ ధరకు చేసేందుకు మండలాల వారీగా కమిటీలు వేశామని అన్ని సదుపాయాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటూ ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు.గ్రామం లో ఫీవర్ సర్వే చేస్తున్నారా అని అడిగారు. గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.గత సంవత్సరం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు.ఈ సంవత్సరం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? కలెక్టర్ అడిగారు. గత సంవత్సరం 39 మంది ఉన్నారని, ఈ సంవత్సరం 36 మంది ఉన్నారని పాఠశాల హెచ్.ఎం.తెలిపారు..గత సంవత్సరం కంటే ఎందుకు కంటే ఎందుకు తగ్గారు కారణాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై,బోధన పై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. రెండవ తరగతి విద్యార్థులను పఠనా సామర్థ్యాలు పరిశీలించారు.5 వ తరగతి లోకి వెళ్లి విద్యార్థులను బ్లాక్ బోర్డు పై ఇంగ్లీష్ పదాలు చదివించారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో విద్యార్థులకు శ్రద్ధగా బోధించాలని అన్నారు.5 వ తరగతి లో వాటర్ లీకేజి ఉందని తెలుపగా వెంటనే రిపేర్ చేయించాలని పంచాయతీ రాజ్ ఏ ఈ కి తెలిపారు. తర్వాత ఆంగన్ వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పిల్లల ఎంత మంది అన్నారు 20 మంది పిల్లలు,ఆరుగురు గర్భిణీలు ఉన్నారని తెలిపారు.పిల్లలకు గుడ్లు పెట్టారా అని అడిగారు. అంగన్ వాడి కేంద్రంలో పౌష్టిక ఆహారం అందించాలని,పిల్లల బరువు,ఎత్తు పర్యవేక్షించాలని అన్నారు. కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# సమాచార హక్కు చట్టం అమలు పై జిల్లా కలెక్టర్ కు అభినందన






మెదక్ జులై 29(సమయం న్యూస్): మెదక్ జిల్లాలో సమాచార హక్కు చట్టం పటిష్టంగా అమలు చేయడంలో జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చొరవ అభినందనీయం : రాష్ట్ర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కితాబు. మెదక్ ప్రజలకు పారదర్శకత జవాబుదారీతనం తో కూడిన చట్టంలో నిబంధనలకు లోబడి ఖచ్చితమైన సమాచారం అందించి ప్రజలకు ప్రభుత్వానికి పౌర సమాచార అధికారులు వారధిగా నిలవాలి. పౌర సమాచార అధికారుల అవగాహన సదస్సులో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అధికారులకు సూచన. మంగళవారం మెదక్ జిల్లా సమాచార హక్కు చట్టం కమిషనర్లు పర్యటన నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో పౌర సమాచార అధికారులతో ఆర్టిఐ యాక్ట్ అమలు చేయు విధి విధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్ట నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మెదక్ జిల్లాకు చేరుకున్న రాష్ట్ర పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఇతర కమిషనర్లురెడ్డి. పీవీ శ్రీనివాస్ , బోరెడ్డి ,అయోధ్య రెడ్డి, మోసిన్ పర్వీన్, వైష్ణవి మేర్ల, దేశాల భూపాల్ రాష్ట్ర పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూల బొకేతో స్వాగతం పలికారు, అనంతరం చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ గౌరవ వందన స్వీకరించి, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. తదుపరి ప్రజావాణి హాలులో పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సుకు ఇతర కమిషనర్లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్లుగా బాధ్యతలు చేపట్టి మొదటిగా మెదక్ జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అన్నారు మెదక్ జిల్లాలో ఆర్టిఐ యాక్ట్ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు ,నిధుల వినియోగం ,అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు. సెక్షన్లు, సబ్ సెక్షన్లపై క్షుణ్ణంగా చదివి పౌర సమాచార అధికారులు సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న29 ప్రభుత్వ శాఖలలో 15 శాఖలలో ఏం కేసులు లేకపోవడం హర్షించ దగ్గ విషయంగా పేర్కొన్నారు. 136 దేశాలలో RTI ACT అమలులో ఉందన్నారు. ప్రజాస్వామ్యం లో ప్రజలకు జవాబుదారుతనం ఎంత అవసరమో పారదర్శకత అంతే అవసరమని ఆర్టి.ఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారితనం పారదర్శకత సార్థకత స్థాయికి వెళ్తాయని చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషన్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషన్ దగ్గర పెండింగ్లో ఉన్నాయని తెలిపారు ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల వద్ద సిటిజన్ షాట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.సహేతుక కారణాలు చూపించకుండా ఆర్టిఐ ఆక్ట్ దరఖాస్తులను తిరస్కరించకూడదని చెప్పారు.సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అందరూ బాధ్యతగా తీసుకొని వీలైనంత తొందరగా సమాచారం ప్రజలకు అందించాలన్నారు. రాబోవు ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తులు ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని చెప్పారు . రెండు నెలల్లో 30 శాఖల కేసులకు పూర్తిగా పరిష్కరించి జీరో కేసులు ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. 11 జిల్లాలను ఎంపిక చేసుకుని సమాచార హక్కు చట్టం ద్వారా పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించి చట్టంలోని సెక్షన్లు, పూర్తిగా వివరిస్తున్నామన్నారు ద్వారా కేసులను పూర్తిగా పరిష్కరించవచ్చన్నారు. అందరికీ సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు 22 జిల్లాల్లో 17 శాఖలు వచ్చే మార్చి లోపు అన్ని కేసులకు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చూస్తామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు జవాబు దారి తనం పెంచడంలో అవగాహన సదస్సు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే విధంగా అధికారులకు పలు ఆదేశాలిస్తూ సమావేశాలు నిర్వహిస్తూ శాఖల పూర్తి నిబంధనలను అనుసరిస్తూ ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. అంతకుముందు మిగతా పౌర సమాచార కమిషనర్లు సమాచార హక్కు చట్టంపై నియమ నిబంధనలను పౌర సమాచార అధికారులకు సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, జిల్లాలోని వివిధ శాఖల పౌర సమాచార అధికారులు, పోలీస్ యంత్రాంగం, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన బేగంపేట విద్యార్థులు

**జాతీయస్థాయిలో వైజ్ఞానిక ప్రాజెక్టుల ఆవిష్కరణలో బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు**

రాయపోల్,జూలై30 : ఉత్తమ ఆవిష్కరణలు ప్రదర్శించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని బేగంపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. అంజిరెడ్డి తెలిపారు. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు స్మార్ట్ వాకింగ్ స్టిక్ ఆవిష్కరణ ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలం బేగంపేట ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులు యం. హర్షవర్ధన్, పి. కార్తీక, యం. చైతన్య లు గైడ్ టీచర్ కె. భాస్కర్ రెడ్డి మార్గదర్శకత్వంలో "స్మార్ట్ వాకింగ్ స్టిక్"ను తయారు చేయడం జరిగిందన్నారు. స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ 2025 లో భాగంగా గత డిసెంబర్ 2024 లో జాతీయ స్థాయిలో లక్షా ఐదు వేల వైజ్ఞానిక ప్రాజెక్టులు ఆన్ లైన్ లో ప్రదర్శింపబడ్డాయి. వాటిలో నుంచి వివిధ దశలలో ఎంపికైన అత్యుత్తమమైన 27 ఆవిష్కరణలను ప్రకటించారు. వాటిలో సిద్దిపేట జిల్లా నుంచి బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆవిష్కరణ జాతీయ స్థాయికి ఎంపికైందన్నారు. ఈ 27 ఆవిష్కరణలను జులై 28 నుంచి 31 వరకు న్యూ ఢిల్లీ లోని గాల్గోటియాస్ యూనివర్సిటీలో ప్రదర్శిస్తున్నారు. జూలై 29 న నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 5 వ వార్షికోత్సవం సందర్భంగా ఢిల్లీ లోని భారత్ మండపంలో బాల ఇన్నోవేటర్ లను ప్రత్యేకంగా అభినందించడం జరిగిందన్నారు. బేగంపేట విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను, గైడ్ టీచర్ భాస్కర్ రెడ్డి లను ప్రత్యేకంగా అభినందించి జాతీయస్థాయిలో బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులతో ప్రభుత్వ పథకాలు

* మరింత మెరుగ్గా అమలవుతాయి:
* జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జూలై 29(సమయం న్యూస్): ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాలన్నీ మరింత మెరుగ్గా ప్రజలకు చేరుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డులను నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చాలా ఏళ్ల తర్వాత నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు చేరడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అర్హులైన వారందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తుందని అన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికినీ ఎవరైనా నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మామడ మండలానికి సంబంధించి 660 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 920 రేషన్ కార్డులలో కుటుంబసభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగినట్లు తెలిపారు. రేషన్ కార్డులు మంజూరైన ప్రజలందరికీ వారి గ్రామపంచాయతీలలో లబ్ధిదారులకు అధికారులు అందజేస్తారని అన్నారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ తో మరింత మంది ప్రజలు ప్రభుత్వ పథకాలను పొందగలుగుతారని అన్నారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. పేద ప్రజలకు రేషన్ బియ్యాన్ని అందిస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, రేషన్ కార్డుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



## అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క

నిజామాబాద్, జూలై 29(సమయం న్యూస్): నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మంగళవారం నిజామాబాద్ జిల్లా అధికారులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమీక్ష నిర్వహించారు. ఐ.డీ.ఓ.సీకి చేరుకున్న మంత్రికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర జిల్లా అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వనమహోత్సవం తదితర అంశాలతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కీలక పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, రాకేష్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ఇంచార్జి డీఎఫ్ఓ నిఖిత, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సాకి చెరువు కట్ట పైకి మహనీయుల విగ్రహాలు

* పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు,జులై 29, సమయం న్యూస్ : జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని రహదారికి ఇరువైపులా ఉన్న మహనీయుల విగ్రహాలను సాకి చెరువు కట్ట పైన ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.మంగళవారం సాయంత్రం జాతీయ రహదారుల సంస్థ అధికారులతో కలిసి జాతీయ రహదారి విస్తరణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ మూలంగా రామచంద్రపురం, పటాన్ చెరు డివిజన్ పరిధిలోని రహదారి సమీపంలో గల మహనీయుల విగ్రహాలు వేరే చోటికి తరలించాల్సి వస్తుందని తెలిపారు. ప్రధానంగా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మహాత్మా బసవేశ్వరుడి విగ్రహం, ప్రజా గాయకుడు గద్దర్, స్వామి వివేకానంద, కొండ లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ అమరవీరుల స్థూపం, చాకలి ఐలమ్మ, రాణా ప్రతాప్, సర్వాయి పాపన్న, చత్రపతి శివాజీ విగ్రహాలను సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మహాత్మ గాంధీ విగ్రహాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోకి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఇక్రిశాట్ పక్కన, చాచా నెహ్రూ విగ్రహాన్ని ఐబి సమీపంలోకి తరలించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.





## మణుగూరు,అశ్వరావుపేట ఆసుపత్రులలో రేపటి నుండి అందుబాటు లోకి రానున్న రక్త నిల్వ కేంద్రాలు

* నేడు ఆయా ఆసుపత్రులకి అందిన అనుమతి పత్రాలు
* రక్తం కోసం దూరప్రాంతాలకు వెళ్ళే దుస్థితి నుండి విముక్తి
* స్థానిక శాసనసభ్యుల సూచన మేరకు ప్రత్యేక కృషి చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్,డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు
* జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమన్వయం తో అనుమతులను సాధించిన వైద్య సిబ్బంది.

భద్రాద్రి కొత్తగూడెం జూలై 29 (సమయం న్యూస్) : జిల్లాలో కేవలం కొత్తగూడెం భద్రాచలం లో మాత్రమే రక్త నిధి కేంద్రాలు ఉండగా ఇప్పుడు నూతనంగా అశ్వారావుపేట ,మణుగూర్ ఏరియా ఆసుపత్రులలో సైతం రక్త నిల్వ కేంద్రాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. వాటికి సంబంధించిన లైసెన్స్ కూడా ఆయా ఆసుపత్రులకు లభించింది. అతి త్వరలో ఎల్లందు లో సైతం రక్త నిల్వ కేంద్రం సేవలు రానున్నది. ప్రస్తుతం గర్భిణి స్త్రీలు, సికిల్ సెల్ అనేమియా,తలసేమియా, ఇతర రక్త హీనత తో ప్రతి నెల రక్తం ఎక్కించుకోవాల్సిన వారికి,రోడ్డు ప్రమాదాలు వంటి సందర్భం లో రక్తం కోసం మణుగూరు, అశ్వరావుపేట ఎల్లందు నుండి సమీపంలో కొత్తగూడెం ,భద్రాచలం ,సత్తుపల్లి లేదా పాల్వంచ వెళ్ళవలసి ఉంటుంది. కానీ ఇప్పుడు అశ్వారావుపేట, మణుగూరు ఏరియా ఆసుపత్రుల లోనే రక్తం అందుబాటులో ఉంటుంది. తద్వారా ఎమర్జెన్సీ సమయంలో తక్షణ చికిత్స అందుతుంది. గోల్డెన్ హవర్ లో చికిత్స ఇచ్చి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. 2023 లో మంజూరైన ఇల్లందు ,మణుగురు,అశ్వరావుపేట ఆసుపత్రుల రక్త నిల్వ కేంద్రాలు కొన్ని సాంకేతిక సమస్యలు వల్ల ప్రారంభానికి నోచుకోలేదు. ఈ సమస్యని స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ ప్రత్యేక చొరవ చూపి డ్రగ్ ఇన్స్పెక్టర్ కి ఆదేశాలివ్వగా ఈ రోజు అనుమతి పత్రాలు మంజూరు అయ్యాయి.

## మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం గౌడ్



పటాన్ చెరు (జిన్నారం),జులై 29, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన జిన్నారం,శివనగర్ గ్రామాలలో మరణించిన వారి కుటుంబాలను మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, జిన్నారం వెంకటేశం గౌడ్ పరామర్శించారు.జిన్నారం గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ నాయకుడు నరసింహారెడ్డి తల్లి స్వర్గస్థులైనారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు.ఎద్దు గుద్దడంతో మంగలి శ్రీను మృత్యువాత పడ్డాడు. వీరి కుటుంబానికి సానుభూతి ప్రకటించి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశాడు. శివనగర్ మాజీ సర్పంచ్ రేఖా కృష్ణ మాతృమూర్తి అనారోగ్యంతో మృత్యువాత పడ్డారు. వీరి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి, కృష్ణ కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, మాజీ సర్పంచ్ లు శివరాజ్, సురేందర్, నరేందర్, జనార్ధన్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, భోజి రెడ్డి, మోహన్, శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, శ్రీకాంత్ గౌడ్, భీమ్ రావు, శాంతవర్మారెడ్డి, శ్రీనివాస్, బ్రహ్మేందర్ గౌడ్, మహేష్, నరసింహులు, తదితరులు హాజరైనారు.

## తడి పొడి చెత్తను వేరుచేసి స్వచ్ఛ ఆటోలోనే వేయండి

* పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన బొల్లారం మున్సిపల్ కమిషనర్



జిన్నారం, జులై 29,(ప్రజాదర్బార్) : తడి చెత్త, పొడి చెత్త లను వేరుచేసి స్వచ్ ఆటోలోనే చెత్త వేయాలని బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి కిషన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, 58వ రోజున మంగళవారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులకు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి కాలనీలలోకి వస్తున్న స్వచ్ ఆటోలలోనే చెత్త వేయాలని సూచించారు. స్వచ్ ఆటో డ్రైవర్ల పనితీరును పరిశీలించారు. మున్సిపల్ వార్డు ఆఫీసర్స్ ద్వారా చేపడుతున్న భువన్ సర్వే జియో ట్యాగింగ్ సర్వే పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ, రెవెన్యూ ఆఫీసర్, మేనేజర్, వార్డ్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో మినీ ఆడిటోరియం నిర్మాణ పరిశీలనకు జిహెచ్ఎంసి కమిషనర్



జులై 29,(సమయం న్యూస్) హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్‌తో కలిసి మంగళవారం ఉదయం వనస్థలిపురం డివిజన్‌ను సందర్శించారు. వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి కోరిక మేరకు, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మధు యాష్కి గౌడ్ సహకారంతో, మినీ ఆడిటోరియం నిర్మాణ పనులను పరిశీలించారు. కమిషనర్ కర్ణన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వనస్థలిపురంలో అత్యాధునిక ఆడిటోరియం నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ మినీ ఆడిటోరియం త్వరలోనే వనస్థలిపురం వాసులకు అందుబాటులోకి వస్తుందని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ రెడ్డి, ఆధునిక భవన నిర్మాణం కోసం అధిక నిధులు కేటాయించాలని అధికారులను కోరారు.



## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సబ్ కలెక్టర్

సంగారెడ్డి జులై 29 (సమయం న్యూస్): నారాయణఖేడ్ డివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నియమించిన సబ్ కలెక్టర్ ఉమా హారతి మంగళవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్‌కు మొక్కను బహూకరించి శుభాకాంక్షలు అందుకున్నారు. కలెక్టర్ ప్రావిణ్య ఆమెకు సబ్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



* తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!!

## ఉసిరిక పల్లిలో నూతన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు విరాళం

శివంపేట్ జులై 29 (సమయం న్యూస్) : శివపురం మండల కేంద్రంలోని ఉసిరిక పల్లిలో నూతన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు విరాళం అందజేయగలరని శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తను ఉసిరిక పల్లి గ్రామస్తులు కోరారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలో నిర్మిస్తున్న నూతన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు తన సొంత నిధుల నుండి 25000 వేల రూపాయలను ఉసిరిక పల్లి బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు చేతుల మీదుగా అంబేద్కర్ సంఘానికి అందజేయించారు. ఈ సందర్భంగా పాప మహేష్ గుప్తకు ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామస్తులు తెలియజేశారు. శివంపేట మండలఅంబేద్కర్ అధ్యక్షులు నీరుడి కృష్ణ, గ్రామ అధ్యక్షులు పోతరాజు తదితరులు పాల్గొన్నారు.



## లైసెన్స్ సర్వేయర్ల ప్రాక్టికల్ పరీక్షలు పరిశీలించిన అదనపు కలెక్టర్

సంగారెడ్డి జులై 29 (సమయం న్యూస్): జిల్లాలో లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకం కోసం మంగళవారం నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షల కేంద్రంను జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ మాధురి పరిశీలించారు. సంగారెడ్డి తార ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకం మంగళవారం థియరీ, ప్లాటింగ్, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను అదనపు కలెక్టర్ మాధురి ప్రత్యక్షంగా పర్యవేక్షించారు . మొత్తం 160 మంది అభ్యర్థులకు గాను 127 మంది అభ్యర్థులు పరీక్షల హాజరయ్యారు. 33 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే ల్యాండ్ రికార్డు సహాయ సంచాలకులు ఐనేష్, జిల్లాలోని నాలుగు డివిజన్ల డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్లు పాల్గొన్నారు.





## స్నేహం అంటే ప్రాణం

చిన్ననాటి మిత్రుని ఇంటికి డిప్యూటీ సీఎం

తాండూరు జులై29(సమయం న్యూస్): స్నేహమంటే ప్రాణమిచ్చే మనిషి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అని మరోసారి రుజువయింది. మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గ పర్యటన క్రమంలో యాలాల మండలము జుంటుపల్లి గ్రామంలోని డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబంతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తన వెంట ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లందరినీ కొద్దిసేపు పక్కన పెట్టి చిన్ననాటి మిత్రుని కుటుంబ సభ్యులందరితో ప్రశాంతంగా గడిపారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలు పేరుపేరునా ఆరా తీశారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగినప్పటికీ చిన్ననాటి బంధాన్ని గుర్తుచేసుకొని మరి ఇంటికి రావడమే కాదు ప్రజా ప్రతినిధులు అందరినీ పక్కనపెట్టి ప్రత్యేకంగా సమయం కేటాయించి యోగక్షేమాలు ఆరా తీయడం తో డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యుల కళ్లలో ఆనంద భాష్పాలు కనిపించాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రవీందర్ రెడ్డి ఇంట్లోని ప్రతి గదిని పరిశీలించి చదువుకున్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్థానిక సీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు డిప్యూటీ సీఎం వివరించగా ఆయన వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



## భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి..

రాయపోల్,జూలై30, నాగుల పంచమి వేడుక సోమవారం మండల కేంద్రం రాయపోల్ తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో మహిళలు ఘనంగా నిర్వహించారు. ఉదయం లేచి స్నానం ఆచరించిన అనంతరం నూతన వస్త్రాలు ధరించి పూజలు చేశారు. ఆలయాల వద్ద భక్తులు సందడి కనిపించింది. మహిళలు పుట్టలో పాలు పోశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. నాగదేవత ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు పిల్లా పాపలు సల్లంగా ఉండాలని వేడుకున్నారు.

## విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

- * **క్రీడాభివృద్ధికి ప్రత్యేక కృషి**
- * **గెలుపోటములు సహజంగా తీసుకోవాలి**
- * **జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**




హైదరాబాద్ జూలై 29(సమయం న్యూస్): క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలనందు విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించే విధంగా ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. మంగళవారం తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (TMREIS) వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ప్రణాళిక 202526 ను సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో ఆ శాఖ సెక్రటరీ షఫీ ఉల్లా, అధ్యక్షులు మొహమ్మద్ ఫహీముల్లా ఖురేషి లతో కలసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహం, ధైర్యంగా క్రీడల్లో పాల్గొనడంపై అభినందిస్తూ గెలుపు ఓటములు దృష్టిలో పెట్టుకోకుండా తమ లక్ష్యం వైపు కృషి చేస్తే గెలుపు తధ్యమని అన్నారు. అదేవిదంగా ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యతిస్తుందని , విద్యార్థుల అభిరుచి మేరకే క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు అలాగే క్రీడల ప్రాముఖ్యత పై వివరించారు. తెలంగాణ క్రీడాకారులు దేశ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడాకారులలో పాల్గొని ఎన్ని అత్యున్నతమైన పథకాలు అందుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారతదేశ వ్యాప్తంగా సొసైటీకి కీర్తి తెచ్చిన 95 మంది జాతీయ స్థాయి విద్యార్థి అథ్లెట్లను అభినందిస్తూ సత్కరించారు. విద్యార్థుల నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు, ఫుట్బాల్ రెజ్లింగ్, బాక్సింగ్ ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు



పాల్గొని మార్చ్ పాస్ట్ పరేడ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్, యువజన క్రీడల సంక్షేమ అధికారి సుధాకర్, స్పోర్ట్స్ ఆఫీసర్ సోమేశ్వర్, ప్రిన్సిపాల్స్, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీకే ఎరువులు విక్రయించాలి..

- * **జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి.**

రాయపోల్. యూరియా డి ఏ పి సహా ఇతర ఎరువులన్నీ ఎమ్మార్పీ కే విక్రయించాలని డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి హెచ్చరించారు. సోమవారం రాయపోల్ మండల పరిధిలోని ఫెర్టిలైజర్ షాపులను అంకిరెడ్డిపల్లి శ్రీ రాజరాజేశ్వర ట్రేడర్స్, ఆగ్రో రైతు సేవా కేంద్రాలు 1&2, శ్రీ యాదాద్రి ట్రేడర్స్ మరియు మహిళ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ అనాజిపుర్ షాపులను తనికి చెయ్యటం జరిగింది. ప్రతీ షాపు లోని యూరియా నిల్వలను మరియు కొనుగోలు ప్రక్రియను, యూరియా స్టాక్ వివరాలను పరిచీలించారు. అదే విధంగా బిల్లు బుక్, స్టాక్ రిజిస్టర్ లను,ధరల పట్టికలను పరిశీలించారు. ప్రతి రైతుకు అన్ని వివరాలతో కూడిన బిల్లును ఖచ్చితంగా ఇవ్వాలని తెలిపారు.అదే విధంగా ఎరువులు పురుగు మందులను ఎమ్ ఆర్ పి ధరలకు మించి అమ్మిన ఎరువుల మరియు పురుగు మందుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. యూరియాను బ్లాక్ మార్కెట్ లో అమ్మిన , అధిక ధరలకు అమ్మిన ఎరువుల చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని డీలర్స్ నీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ నరేష్ పాల్గొన్నారు .

## ఆగస్టు 3న గజ్వేల్ లో చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సభ

- **చేనేత కార్మికులకు ఇచ్చిన హామీ మాటను నిలబెట్టుకోవాలి.**
- **సిద్దిపేట జిల్లా కో ఇన్చార్జ్ మల్లిగారి యాదగిరి మాదిగ.**
- **MRPS సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు మాదిగ**



రాయపోల్,జూలై30; కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000,వృద్ధులు వితంతువులు,ఒంటరి మహిళలు,నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 పెంచాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం ఆగస్టు 3న గజ్వేల్ దుబ్బాక నియోజకవర్గం ల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభను నిర్వహిస్తున్నామని సిద్ధిపేట జిల్లా కో ఇంచార్జి మల్లిగారి యాదగిరి మాదిగ,ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు అన్నారు. దుబ్బాక మండల కేంద్రం చేనేత కార్మికులతో ఎమ్మార్పీఎస్ దుబ్బాక మండల అధ్యక్షులు జోగయ్య మాదిగ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లి గారి యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందన్నారు.అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం,వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు,తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు.అదే విధంగా నేడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.4000 నుండి రూ 6000 వరకు మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు రూ 2000 నుండి 4000 పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 19 నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు.అన్ని రకాల చేయూత పెన్షన్ లను పెంచాలని డిమాండ్ తో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఆగస్టు 3న గజ్వేల్, దుబ్బాక, నియోజకవర్గం చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని దానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు పాల్గొంటారని అన్నారు. ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు.

## సింగపూర్ దేశ అధ్యక్షుడు, మాజీ ప్రధానితో సీఎం చంద్రబాబు భేటీ

- * **ఏపీ-సింగపూర్ మధ్య భాగస్వామ్యంపై చర్చ**

సింగపూర్, జూలై 29( సమయం న్యూస్.) సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాని, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్ తో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఏపీ సింగపూర్ ప్రభుత్వాలు కలిసి వివిధ రంగాల్లో పనిచేసే అంశంపై చర్చించారు. ఈ పర్యటనతో ఏపీలోని వివిధ రంగాల్లో సింగపూర్ తో కలిసి పనిచేసేలా కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టు అయ్యిందని ఆ దేశ అధ్యక్షుడు షణ్ముగ రత్నంతో ముఖ్యమంత్రి చెప్పారు. నాలెడ్జి ఎకానమీ, మౌలిక సదుపాయాల కల్పన , సెమికండక్టర్లు, అమరావతి అభివృద్ధి , అర్బన్ ప్లానింగ్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యంతో ముందుకు వెళ్లే అంశాలపై ఇరువురు నేతలతో ముఖ్యమంత్రి చర్చించారు. ఇక సింగపూర్ మాజీ ప్రధాని, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్ తో సమావేశమైన సీఎం చంద్రబాబు.. భారత్ సింగపూర్ ల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అయ్యేందుకు తమ పర్యటన ఉపకరిస్తుందని అన్నారు.

## ఇరిగేషన్ ప్రాజెక్టు ల భూసేకరం వేగవంతం చేయండి

- * **జిల్లా కలెక్టర్ విజెందిర బోయి.**

మహబూబ్ నగర్ జులై 29(సమయం న్యూస్) : భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ కెనాల్, మహాత్మ గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, రైల్వే డబుల్ లైన్ ప్రాజెక్ట్ ల కొరకు భూసేకరణ సేకరించేందుకు పనులను వేగవంతంగా పూర్తిచేయాలని. ఎక్కడ ఎంత భూమి భూసేకరణ చేయాలి, ఎంత భూసేకరణ జరిగింది, అవార్డు పాస్, ఎంత కంపెన్సేషన్ మంజూరు అయ్యాయని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని పనులను, సర్వేలను వేగాంతంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఏ.నరసింహా రెడ్డి, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, సర్వే లాండ్ రికార్డు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# అక్కను హత్య చేసిన తమ్ముడు అరెస్టు

కొత్తూరు: తల్లిదండ్రులు వద్దన్న వ్యక్తితో మాట్లాడుతోందని అక్కను హత మార్చిన తమ్ముడిని రంగారెడ్డి జిల్లా కొత్తూరు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరు మండలం పెంజర్లకు చెందిన దేశాల రాఘవేందర్‌కు రుచిత, రోహిత్ సంతానం. రుచిత డిగ్రీ పూర్తి చేసి ఇంటి వద్ద ఉండగా కుమారుడు రోహిత్ ఓ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. రుచిత, అదే గ్రామానికి చెందిన ఈర్లపల్లి దినేశ్ గతకొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. విషయం యువతి తల్లిదండ్రులకు తెలియడంతో పంచాయితీ పెట్టి దినేశ్‌ను మందలించారు. సోమవారం తల్లిదండ్రులు పనికి వెళ్లగా.. ఇంట్లో రుచిత, ఆమె సోదరుడు రోహిత్ మాత్రమే ఉన్నారు. ఆ సమయంలో దినేశ్‌తో రుచిత మాట్లాడటాన్ని గమనించిన రోహిత్.. సోదరిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ క్రమంలో గొడవకు దిగి ఆమె గొంతుకు వైరు బిగించి హత్య చేశాడు. కుమారుడిపై అనుమానం వ్యక్తం చేస్తూ తండ్రి రాఘవేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో మంగళవారం కొత్తూరు టౌన్‌లోని పెంజర్ల క్రాస్ రోడ్డు వద్ద రోహిత్‌ను అదుపులోకి తీసుకున్నారు. దినేశ్‌తో అక్క తరచూ ఫోన్‌లో మాట్లాడుతోందనే హత్య చేసినట్లు విచారణలో నిందితుడు అంగీకరించాడు. దీంతో పోలీసులు అతడిని రిమాండ్‌కు తరలించారు.

# ఎంజీబీఎస్ వద్ద మూసీలో ఆక్రమణలు తొలగించిన హైడ్రా

హైదరాబాద్: ఎంజీబీఎస్ వద్ద మూసీ నదిలో ఆక్రమణలను హైడ్రా సిబ్బంది తొలగించారు. కొందరు ప్రైవేటు వ్యక్తులు మూసీలో మట్టి పోసి పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశారు. ఒక్కో బస్సు నుంచి రూ.300, ఒక్కో గుడిసె నుంచి రూ.1000 వసూలు చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ స్థలంపై హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో అధికారులు స్పందించారు. ప్రభుత్వ ఆదేశాలతో పార్కింగ్ స్థలాన్ని హైడ్రా పరిరక్షించింది.



# సికింద్రాబాద్‌లోని ఇండియన్ స్పెర్మ్ టెక్‌లో పోలీసుల తనిఖీలు

హైదరాబాద్: సికింద్రాబాద్‌లోని ఇండియన్ స్పెర్మ్ టెక్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. క్లూస్ టీమ్ సహాయంతో గోపాలపురం పోలీసులు ఆధారాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. పలువురి నుంచి సేకరించిన వీర్యకణాలకు సంబంధించిన మూడు డబ్బాలు, ఆధార్ కార్డులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడిగా ఉన్న పంకజ్‌ను పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నారు. ఇటీవల సృష్టి టెస్టు ట్యూబ్ బేబీ సెంటర్ అక్రమాలు బయటపడిన నేపథ్యంలో ఇండియన్ స్మెర్మ్ టెక్‌లో రోజువారీ కూలీలు, యాచకులు, పాదచారులకు కమీషన్



ఇచ్చి వీర్య కణాలు, అండాలను సేకరిస్తున్నారన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేశారు.

# తెలంగాణ వెదర్ అప్డేట్..మరో 2గంటల్లో ఈ జిల్లాలకు వర్షసూచన




తెలంగాణలో మరో రెండు గంటల్లో వర్షం కురవబోతున్నట్టు వెదర్ మ్యాన్ ప్రకటించారు. కొన్ని జిల్లాల్లో స్వల్ప వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కామారెడ్డి జిల్లాల్లో మరో రెండు గంట్లల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపారు. హైదరాబాద్ నగరంలోని కొన్ని ప్రాంతాల్లో 5 నుండి 10 నిమిషాల పాటు స్వల్ప వర్షాపాతం నమోదవుతుందని, భారీ వర్షాలు కురిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. నగర వాసులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# ఉద్యోగాల పేరుతో రూ.140 కోట్లు వసూలు.. 'ముద్ర కోఆపరేటివ్ సొసైటీ' చైర్మన్ అరెస్టు

హైదరాబాద్: ముద్ర అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీస్టేట్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ తిప్పనేని రామదాసప్పను తెలంగాణ సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. రామదాసప్పతోపాటు ఆయన కుమారుడు సాయికిరణ్‌ను మంగళవారం అమరావతిలో అదుపులోకి తీసుకున్నారు. సీఐడీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉద్యోగాలు, అధిక వడ్డీల పేరుతో 2వేలకుపైగా బాధితుల నుంచి రామదాసప్ప రూ.140 కోట్లు వసూలు చేశారు. 2వేల మార్కెటింగ్ మేనేజర్ ఉద్యోగాలంటూ పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. ఉద్యోగాల కోసం తెలుగు రాష్ట్రాల నుంచి బాధితులు వారిని సంప్రదించి పెద్దమొత్తాల్లో నగదు చెల్లించారు. ఆ తర్వాత రైతుల నుంచి పెట్టుబడులు తేవాలని, లేదంటే జీతం నుంచి తీసుకుంటామని రామదాసప్ప ఉద్యోగులను వేధించారు. తీసుకున్న సర్టిఫికెట్లను తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. దీంతో అతడిపై తెలుగు రాష్ట్రాల్లోని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన తెలంగాణ సీఐడీ అధికారులు తాజాగా నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# హైకోర్టు న్యాయమూర్తిపైనే అభ్యంతరకర వ్యాఖ్యలా?

*** సీజేఐ జస్టిస్ గవాయ్**

దిల్లీ: భూ వివాదం వ్యవహారంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి మరోసారి ఊరట లభించింది. సొసైటీ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్య పై పెద్దిరాజు ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పీఎస్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. తనపై కేసును కొట్టివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి 2020లో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. ఫిర్యాదు దారు ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేవని పేర్కొంది. రేవంత్‌పై నమోదైన కేసును కొట్టివేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పు అనంతరం.. కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ పెద్దిరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిష్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం డిస్మిస్ చేసింది.



*** పిటిషనర్, న్యాయవాదిపై సుప్రీంకోర్టు ఆగ్రహం**

పిటిషన్‌లో.. ఉత్తర్వులు ఇచ్చిన హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయని సీజేఐ జస్టిస్ గవాయ్ తెలిపారు. ఒక న్యాయవాదిగా న్యాయమూర్తిపై వ్యాఖ్యలు చేస్తూ.. పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్.పెద్దిరాజుతోపాటు ఆయన తరపు న్యాయవాది రితేష్ పాటిల్‌కు ధర్మాసనం కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణకు పిటిషనర్ పెద్దిరాజు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలిచ్చింది. కోర్టు సాక్షిగా పిటిషనర్ తరపు న్యాయవాది రితీష్ పాటిల్ క్షమాపణ కోరారు. అందుకు నిరాకరించిన సీజేఐ.. పిటిషన్ రాసేటప్పుడు, దాఖలు చేసేటప్పుడు గుడ్డిగా ఎలా వేశారని ప్రశ్నించారు. పిటిషన్ ఉపసంహరించుకునేందుకు అనుమతివ్వాలని న్యాయవాది రితీష్ పాటిల్ కోరగా.. అందుకు సీజేఐ నిరాకరించారు. పిటిషన్ దాఖలు చేసే ముందు న్యాయవాదిగా అన్ని విషయాలు చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోవద్దంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. కోర్టు ధిక్కరణ నోటీసుపై లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. సమాధానం ఆమోదయోగ్యంగా ఉంటేనే కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని స్పష్టం చేస్తూ... విచారణ ఆగస్టు 11కు వాయిదా వేశారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ మభ్యపెడుతోంది: మాజీ మంత్రి తలసాని

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రజలను కాంగ్రెస్ మభ్య పెడుతోందని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. చివరికి పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్తుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకాలను ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారి, పార్టీ నేతలతో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. ఎలా చేస్తారని అప్పుడు అడిగితే మా వ్యూహం మాకు ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నెపమంతా భాజపా, భారత రాష్ట్ర సమితిపై నెట్టేస్తోంది. 42 శాతం రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి. కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల విషయంలో బీసీలకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు? భారత రాష్ట్ర సమితి తరఫున కూడా రాష్ట్రపతిని కలిసి.. 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని కోరతాం. అధికార యంత్రాంగంలోనూ కీలకమైన స్థానాలను ఓ



అగ్రవర్ణం వారికే ఇచ్చారు. కార్పొరేషన్ పదవుల్లో సగం బీసీలకు ఇవ్వాలి" అని రాష్ట్ర ప్రభుత్వాన్ని తలసాని డిమాండ్ చేశారు.

# మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు

**: ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్మన్**

హైదరాబాద్: మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడినట్లు తేలితే ఎవరైనా సరే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జాతీయ మానవహక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) ఛైర్మన్ జస్టిస్ వి.రామసుబ్రమణియన్ అన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్‌హెచ్‌ఆర్‌సీ పనిచేస్తుందని చెప్పారు. లగచర్ల ఘటన, గురుకుల పాఠశాల విద్యార్థుల విషయంపై భారత రాష్ట్ర సమితి నేతలు ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. తమ పార్టీకి చెందిన నేతలు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఎమ్మెల్సీ శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, పట్నం నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ వి.రామసుబ్రమణియన్ మాట్లాడారు. "అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలి. రాష్ట్రానికి చెందిన 106 కేసులను పరిష్కరించాం. సీఎస్, డీజీపీ, జైళ్ల శాఖ డీజీ, అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించాం. రైతుల సమస్యలు, మహిళలు, చిన్నారులపై దాడులు, దివ్యాంగుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నాం. వసతిగృహాల్లో




సౌకర్యాలలేమిపై అధికారులను ప్రశ్నించాం. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని.. ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో ఇవ్వాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించాం. మీడియా, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో వాస్తవాలను బట్టి సుమోటోగా విచారణ చేపడుతున్నాం. పోలీస్, జ్యుడీషియల్ కస్టడీలో మృతి చెందిన ఘటనల్లో ప్రత్యేకంగా దర్యాప్తు చేయిస్తున్నాం. సహజ మరణమా? అధికారులు కారణమా? అనే విషయాలపై దర్యాప్తు చేయిస్తాం. పోలీసు, జైలు అధికారుల తప్పిదం ఉంటే చర్యలకు సిపార్సు చేస్తున్నాం. ఎన్‌హెచ్‌ఆర్‌సీలో 34,865 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో తెలంగాణకు సంబంధించి కేసులు 780 ఉన్నాయి" అని జస్టిస్ వి.రామసుబ్రమణియన్ తెలిపారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన రెవెన్యూ సంఘాల నేతలు..

## పదోన్నతి కల్పించడంపై కృతజ్ఞతలు



రాష్ట్రంలో 44 మంది డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని రెవెన్యూ ఉద్యోగ సంఘాలు, జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సంఘాల నాయకులు మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పదోన్నతులకు ప్రత్యక్ష్యంగా, పరోక్షంగా సహకారం అందించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీసీఎల్ఏ లోకేష్ కుమార్ కు, ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రభుత్వ పరిపాలనలో కీలకమైన రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అన్ని స్థాయిల్లోని రెవెన్యూ ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. అన్ని క్యాడర్ల ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ పదోన్నతులు రెవెన్యూ శాఖలో ఉద్యోగుల నైతిక స్థైర్యాన్ని పెంచి, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరువ చేయడానికి దోహదపడతాయన్నారు. వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రెవెన్యూ శాఖలో పదోన్నతుల శకం మొదలైందన్నారు. చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రస్తుతం 44 మంది డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించిందన్నారు. ఇదే కాకుండా సీనియర్ అసిస్టెంట్ నుంచి నయాబ్ తహశీల్దార్ వరకు పదోన్నతులను కల్పించిందన్నారు. అలాగే రాష్ట్రంలోని 10,954 గ్రామాలలో జీపీఓల నియామకం చేపడుతుందన్నారు.

## బ్యాటింగ్ విభాగం బాగుంది..
## బౌలింగ్ దళం మెరుగుపడాలి: అజింక్య రహానే



తెందూల్కర్ అండర్సన్ ట్రోఫీలో భాగంగా టీమ్ఇండియా, ఇంగ్లాండ్‌ల మధ్య జులై 31 నుంచి చివరిదైన అయిదో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఈ పోరుకు ముందు అజింక్య రహానే టీమ్ఇండియా లోపాలను సవరించుకోవాలని కీలకమైన సూచనలు చేశాడు. భారత జట్టు బ్యాటింగ్ విభాగం అద్భుతంగా ఉన్నప్పటికీ, బౌలింగ్ దళమే సమష్టిగా రాణించాల్సిన అవసరం ఉందన్నాడు. ఈ మేరకు తన యూట్యూబ్ ఛానల్‌లో అతడు వ్యాఖ్యానించాడు. 'టీమ్ఇండియా బాగా ఆడుతోంది. ముఖ్యంగా బ్యాటింగ్ విభాగం అద్భుతంగా రాణిస్తోంది. బౌలింగ్ దళంతోనే కాస్త ఇబ్బంది ఎదురవుతోంది. ఒకరిద్దరు బౌలర్లు చక్కగా బౌలింగ్ చేస్తున్నారు. కానీ వారికి ఇతర బౌలర్ల నుంచి సరైన మద్దతు లభించడం లేదు' అని అజింక్య రహానే వాపోయాడు. ఈ సిరీస్‌లో టీమ్ఇండియా బౌలర్లు..పరుగులు చేయకుండా ఇంగ్లాండ్ బ్యాటర్లకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ముఖ్యంగా మాంచెస్టర్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్లు ఒక ఇన్నింగ్స్‌లోనే ఏకంగా 669 పరుగులు చేశారు. ఒకవేళ ఈ మ్యాచ్.. రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ సెంచరీలు చేసి ఆదుకోకపోయి ఉంటే.. టీమ్ఇండియా ఓటమిపాలై ఉండేది. నితీశ్‌కుమార్ రెడ్డి, ఆకాశ్ దీప్ గాయాల పాలవడంతో మాంచెస్టర్ టెస్ట్‌లో టీమ్ఇండియా బౌలింగ్ రిజర్వ్ బలహీనంగా మారింది. లార్డ్స్ టెస్ట్‌లో ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ బంతితో ఆకట్టుకున్నాడు. అలాగే బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో రాణించిన ఆకాశ్‌దీప్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

## ఐదో టెస్టుకు అర్ష్‌దీప్..
# టీమ్ఇండియాలో కీలక మార్పులు!

ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను ఎలాగైనా డ్రా చేయాలని టీమ్ ఇండియా తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే లండన్ చేరుకున్న గిల్ సేన కసరత్తు ముమ్మరం చేసింది. అంతేకాకుండా జట్టు కూర్పులోనూ కీలక మార్పులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడని అర్ష్‌దీప్ సింగ్ ఐదో టెస్టులో అరంగేట్రం చేయనున్నట్లు సమాచారం. నాలుగో టెస్టులో ఆడించేందుకు తొలుత యాజమాన్యం భావించింది. అయితే నెట్ సెషన్‌లో బౌలింగ్ చేస్తూ అర్ష్‌దీప్ గాయపడ్డాడు. అతడి ఎడమ చేతి బొటనవేలికి గాయమై మ్యాచ్‌కు దూరమయ్యాడు. తాజాగా మంగళవారం లండన్‌లోని ఓవల్ మైదానంలో అర్ష్‌దీప్ బౌలింగ్ చేస్తూ కనిపించాడు. చురుగ్గా బంతులు విసురుతున్నాడు.. దీనిని బట్టి గాయం నుంచి కోలుకొని ఫిట్‌నెస్ సాధించినట్లు కనిపిస్తోంది. దీంతో తుది జట్టులో అతడి పేరు దాదాపు ఖాయమైనట్లే! ఈ ఎడమ చేతివాటం పేస్‌బౌలర్ ఇప్పటి వరకు 21 టెస్టులు ఆడి.. 66 వికెట్లు పడగొట్టాడు. అంతేకాకుండా భారత్ జట్టులో ఉన్న ఏకైక ఎడమచేతి వాటం బౌలర్ అతడే. ఇంగ్లాండ్ బ్యాటర్ల దూకుడుకు అడ్డుకట్ట వేయడంలో అర్ష్‌దీప్ విజయవంతం కాగలడని జట్టు యాజమాన్యం భావిస్తోంది. మాంచెస్టర్ టెస్టులో తీవ్ర నిరాశ పరిచిన కొత్త పేసర్ అన్షుల్ కాంబోజ్‌కు తుది జట్టులో స్థానం దక్కే అవకాశాలు కనిపించడం లేదు. అంతేకాకుండా ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ కూడా అనుమానమే. తొలి టెస్టులో పేలవ ప్రదర్శన చేశాక తర్వాతి రెండు మ్యాచ్‌లకు శార్దూల్‌ను పక్కన పెట్టిన జట్టు యాజమాన్యం.. నితీశ్, ఆకాశ్‌దీప్, అర్ష్‌దీప్‌ల గాయాల నేపథ్యంలో అతణ్ని నాలుగో టెస్టులో ఆడించింది. బ్యాటింగ్‌లో పర్వాలేదనిపించినప్పటికీ.. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి శార్దూల్ ఒక్క వికెట్టూ తీయలేకపోయాడు. మరోవైపు గాయం కారణంగా నాలుగో టెస్టుకు దూరమైన ఆకాశ్ దీప్ కూడా కోలుకున్నట్లు ప్రధాన కోచ్ గంభీర్ మాంచెస్టర్ మ్యాచ్ తర్వాత వెల్లడించాడు. తాజా పరిస్థితుల నేపథ్యంలో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను జట్టులోకి తీసుకోకపోతే.. అర్ష్‌దీప్ సింగ్ , ఆకాశ్ దీప్‌లను తుది జట్టులోకి తీసుకోవడం లాంఛనమే. ఒకవేళ చివరి మ్యాచ్‌లో బుమ్రాకు విశ్రాంతి ఇస్తే మరిన్ని మార్పులు చోటు చేసుకునే అవకాశముంది. అయితే, పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్న అతడికి కీలక మ్యాచ్‌లో విశ్రాంతి ఇవ్వకపోవచ్చు.



## బిగ్‌బాస్ షో.. ఆ రూమర్స్‌పై మల్లికా శెరావత్ రియాక్షన్



సల్మాన్‌ఖాన్ హోస్ట్‌గా 'బిగ్‌బాస్ 19' (హిందీ) త్వరలో ప్రారంభం కానుంది. ఈ షోలో నటి మల్లికా శెరావత్ కంటెస్టెంట్‌గా పాల్గొనే అవకాశాలున్నాయంటూ బాలీవుడ్‌లో ప్రచారం జరిగింది. దానిపై మల్లిక స్పందించారు. తాను బిగ్‌బాస్ హౌస్‌లోకి వెళ్లడం లేదంటూ ఆ ప్రచారాన్ని ఖండించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. కొన్ని రోజుల క్రితమే హిందీ బిగ్‌బాస్ 19వ సీజన్ ప్రకటన వెలువడింది. ఈ కార్యక్రమం ఐదు నెలలపాటు కొనసాగనుందని సమాచారం. తొలి మూడు నెలలు సల్మాన్ హోస్ట్ కాగా, ఆ బాధ్యతలను తర్వాత అనిల్ కపూర్, కరణ్ జోహర్, ఫరాన్ ఖాన్‌లలో ఎవరో ఒకరు తీసుకునే అవకాశం ఉందని టాక్. క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ మాజీ భార్య, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ధనశ్రీ వర్మ, సింగర్, 'ఇండియన్ ఐడల్ 5' విన్నర్ శ్రీరామ చంద్ర, బాలీవుడ్ నటులు రామ్ కపూర్, ఖుషి దుబే, గౌరవ్ ఖన్నా తదితరులు ఈ షోలో పాల్గొంటారని తెలిసింది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఓటీటీ 'జియో సినిమా'లో ఆగస్టు 30 నుంచి స్ట్రీమింగ్ అయ్యే అవకాశాలున్నాయి. ముందుగా ఓటీటీలో ప్రసారమయ్యే ఈ కార్యక్రమం కొన్ని గంటల తర్వాత కలర్స్ టీవీలో టెలికాస్ట్ కానుంది.



ఫరియా అబ్దుల్లా ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక కలలు కనే ఫోటోను షేర్ చేసింది. ఆమె "మత్స్యకన్య వైబ్స్ □" అనే క్యాప్షన్‌లో రాసింది. ఆమె మెరిసే క్రీమ్ చీరలో అందంగా కనిపించింది మరియు ఆ ఫాబ్రిక్‌పై ఉన్న మృదువైన మెరుపు మృదువైన మెరుపును ఇచ్చింది. ఆమె క్యాప్షన్ "మత్స్యకన్య" అంటే "మెర్మైడ్ వైబ్స్" అని ఉంది.

# సినిమా



## అవతార్ కాపీ కాదు

మెగాస్టార్ చిరంజీవి, త్రిష, ఆషిక హీరోహీరోయిన్లుగా డైరెక్టర్ వశిష్ఠ తెరకెక్కిస్తున్న భారీ సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' . ఈ మూవీపై భారీ అంచనాలే నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే కొందరు 'అవతార్' కాపీ అంటూ విమర్శలు గుప్పించారు. దీనిపై దర్శకుడు వశిష్ఠ కౌంటర్ ఇచ్చారు. టీజర్ లో చిన్నారి పాప కాస్ట్యూమ్ చూసి 'అవతార్' కాపీ అని కామెంట్స్ చేస్తున్నారని అన్నారు. అలాంటి చెవులు, కొండలు ఎన్నో పాత సినిమాల్లో చూశామని, వాటిని స్ఫూర్తిగా తీసుకున్న చందమామ కథలే ఈ సినిమాకు మూలమని చెప్పారు. అందులో 'జ్వాలాదీపం' సిరీస్ లోని యూనివర్స్‌ను రీఇమాజిన్ చేశామన్నారు. అవతార్‌ను కాకుండా చందమామ కథలను కాపీ కొట్టారంటే నాకెంతో ఆనందంగా ఉంటుందన్నారు. విశ్వంభరలో ఐదుగురు హీరోయిన్లు ఉన్నారంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని కుండబద్దలు కొట్టారు. మెయిన్ లీడ్‌గా త్రిష, రెండో కీలక పాత్రలో ఆషిక ఉన్నారని చెప్పారు. ఇంకొంతమంది నటీమణులు ప్రత్యేక పాత్రలో కనిపిస్తారు. కానీ ఆ వార్తలు వాస్తవం కాదని, వీఎఫ్ఎక్స్ వర్క్ కారణంగానే సినిమా విడుదల ఆలస్యమవుతోందని కూడా వశిష్ఠ తెలిపార.



## పింక్ లెహెంగాలో ర్యాంప్ వాక్

బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ ప్రస్తుతం తెలుగులోనూ బిజీ అవుతోంది. అందం కంటే ఎక్కువగా ఎక్స్‌ప్రెషన్ల పైనా ఫోకస్ చేస్తూ తన నటనకు ఒక ప్రత్యేక శైలి ఏర్పరచుకుంది. ఇప్పటికే ఎన్టీఆర్ సరసన 'దేవర'తో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి 'పెద్ది' చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాకు బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్నాడు. దీంతో పాటు హోమ్‌బౌండ్, సన్నీ సంస్కారికి తులసి కుమారి, పరమ్ సుందరి లాంటి బాలీవుడ్ చిత్రాల్లోనూ జాన్వీ కనిపించనుంది. అయితే ఈ బ్యూటీ ప్రస్తుతం సినిమాలతో పాటు ఫ్యాషన్ వేదికలపై కూడా ట్రెండింగ్ గా మారింది. తాజాగా న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో జరుగుతున్న హ్యుందాయ్ ఇండియా కౌచర్ వీక్ 2025లో తళుక్కున మెరిసింది. పింక్ కలర్ లెహెంగాలో ర్యాంప్ వాక్ చేసిన జాన్వీ, తన రాయల్ లుక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచింది. ట్రెడిషనల్ డిజైన్‌కి గ్లామర్ టచ్ జత చేస్తూ ఈ లుక్‌లో తన అందాన్ని మరింత ఎలివేట్ చేసింది. ఇన్‌స్టా వేదికగా జాన్వీ షేర్ చేసిన ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. క్లాస్, గ్లామర్ రెండింటి మిక్స్ లో ఈ అవుట్‌ఫిట్‌పై అభిమానులు పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. జాన్వీ తన తల్లి శ్రీదేవిని గుర్తుచేస్తోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు.



## వారం చీకట్లోనే..

ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని లేటెస్టుగా నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్టైనర్ చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'. ప్రస్తుతం ఈ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. పి.మహేశ్ బాబు తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో అందాల భామ భాగ్యశ్రీ బొర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించనున్నాడు. వివేక్-మార్విన్ సంగీతం సమకూర్చగా, మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇక ఈ సినిమాలో రామ్ సరికొత్త అవతారంలో కనిపిస్తూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. ఇక ఈ మూవీ షూటింగ్‌కు సంబంధించి ఇప్పుడు తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ వార్త వినిపిస్తోంది. ఈ సినిమా చిత్రీకరణ వారం రోజుల పాటు చీకట్లోనే జరగనుంది. ఈ షెడ్యూల్‌లో నైట్ సీన్స్ షూట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది.



## శత్రువు బెదిరేలా..

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరి కాంబోలో తెరకెక్కించిన మోస్ట్ అవైటెడ్ చిత్రమే 'కింగ్డమ్'. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. సత్యదేవ్ కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ మూవీ అనౌన్స్ చేసిన నాటి నుంచి ఇప్పుడు వరకు మంచి హైప్ ని సెట్ చేసుకుంది. ఇప్పటికే ప్రమోషన్స్ స్పీడప్‌చేసిన ఈ సినిమా నుంచి ఇప్పుడు మరో కొత్త పాట బయటకి వచ్చింది. తాజాగా 'రగిలే రగిలే' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. 'మృత్యువు జడిసేలా.. శత్రువు బెదిరేలా..పద పద..' అనే పవర్‌ఫుల్ లిరిక్స్‌ను కృష్ణకాంత్ రాయగా.. సిద్ధార్థ్ బస్రూర్ ఆలపించాడు. ఇక దీనితో పాటుగా అనిరుధ్ మార్క్ క్రేజీ బీట్స్ మరింత హైప్ ఎక్కించేలా ఉన్నాయి. ఇక ఈ చిత్రాన్ని నాగవంశీ, సాయి సౌజన్యలు నిర్మాణం వహించగా.. ఈ నెల 31న గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net
Mobile No. 98660 19778, 89789 60131.